


ఈ దేశ సౌభాగ్యమంతా యువజనుల చేతిల్లోనే ఉంది

- సర్దార్ వల్లభాయ్ పటేల్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 79 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (30-01-2022) | పేజీలు : 12



## విశ్వమానవ కల్యాణానికి భారత్ ఆలంబన కావాలి


- జనసేన అధినేత పవన్ కళ్యాణ్

అమరావతి, (జనస్వరం) : భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి మన రాజ్యాంగమే మూలమని మనం గర్వంగా చెప్పుకోవచ్చని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. అటువంటి రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 మనందరికీ ఎంతో పుణ్యదినమని తెలిపారు. భారతావని సర్వసత్తాక సార్వభౌమ దేశంగా ఆవిర్భవించిన ఈ శుభ తరుణాన్ని పురస్కరించుకుని భారతీయులు అందరికీ జనసేన పార్టీ తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మన దేశం చిరంతనమైన, పటిష్టమైన, సుసంపన్నమైన గణతంత్ర రాజ్యంగా శోభిల్లడానికి రాజ్యాంగం ద్వారా ప్రాణ ప్రతిష్ఠగావించిన రాజ్యాంగ రూపకల్పన సారధి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, రాజ్యాంగ పరిషత్ సభ్యులకూ ఈ సందర్భంగా ప్రణామాలు అర్పించారు. రాజ్యాంగ నిర్మాతలు దేశ ప్రజలకు అందించిన సమన్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం, మత స్వేచ్ఛ అప్రహతిహతంగా వర్ధిల్లాలని.. విశ్వ శాంతికి, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి, విశ్వ కల్యాణానికి భారతదేశం ఆలంబన కావాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు.

### ఉద్యోగులను, ఉపాధ్యాయులను

## నిలువునా దగా చేసి ముఖం చాటేశారు

### జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో, ఉపాధ్యాయుల్లో, పోలీసుల్లో ఆశలు రేపి ఇప్పుడు నిలువునా దగా చేసిందని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. పిఆర్సి ద్వారా జీతాలు పెరుగుతాయని భావించిన ఉద్యోగుల నుంచి.. ఇప్పటికే ఎక్కువ ఇచ్చాం కాబట్టి వెనక్కి ఇవాలని చెప్పిన పాలకులను ఎప్పుడూ చూడలేదన్నారు. జీతాల పెంపుదలపై పదేపదే సంఘాలను చర్చలకు పిలిచి ఉద్యోగులను, ఉపాధ్యాయులను మభ్యపెట్టారని, ఐ.ఆర్. కంటే తక్కువగా ఫిట్మెంట్ ఇవ్వడమే కాకుండా ఇంటి అద్దె భత్యాలను తగ్గించడం, ఉద్యోగులకు రావాల్సిన డి.ఏ.లను గతంలో ఎక్కువ ఇచ్చాం కాబట్టి ఇప్పుడు వాటి రూపంలో వసూలు చేసుకొంటామని చెప్పడం చూస్తుంటే ఈ ముఖ్యమంత్రి పాలన చేస్తున్నట్లుగా లేదన్నారు. కాల్ మనీ, వడ్డీ వ్యాపారులు తమ బకాయిలను వసూలు చేసుకొనే విధానమే కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. పోలీసులు తమ బాధలను పంటి బిగువున ఉంచుకొంటున్నారు. వారికి సక్రమంగా టి.ఏ.లు కూడా ఇవ్వడం లేదన్నారు. ఇలాంటి స్థితిలో జీతభత్యాలు తగ్గించడంతో వారు మరింత వేదనకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు బోధన విధుల కంటే ఇతర విధులు పెంచి జీతాలు తగ్గించడం దురదృష్టకరమన్నారు.

**సీఎస్ లెక్కలు విచిత్రంగా ఉన్నాయి :**

జీతాల పెంపుదల గురించి అడిగితే ఆర్థిక పరిస్థితి బాగోలేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చెప్పిస్తున్నారన్నారు. పి.ఆర్.సి వల్ల జీతం పెరిగిందని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. ప్రతి చిన్న విషయానికి ముందుకు వస్తూ%ొా% ముఖ్యమంత్రి తరపున చర్చలు చేసే ప్రభుత్వ ప్రధాన సలహాదారు ఇప్పుడు ఎందుకు తప్పించుకొని దాక్కొన్నారని సూటిగా ప్రశ్నించారు. ఉద్యోగ సంఘాల నాయకులను ఫోన్ ద్వారా– 'కంట్రోల్'లో

మిగతా 11లో..


కార్మికులకు వేతనాలు చెల్లించరా..? 3లో

రోడ్లకు మరమ్మత్తులు చేయలేని ప్రభుత్వం వైసీపీ మాత్రమే.. 4లో

విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలి 5లో

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా..? 6లో



## బడులు మూస్తారా? మూయించాలా?

- విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యమా?
- పలు స్కూళ్ళు సందర్శన
- కోవిడ్ నిబంధనలు పాటించని స్కూళ్ళు గుర్తింపు
- తాత్కాలికంగా స్కూళ్ళు మూయాలని జనసేన డిమాండ్
- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి



విజయనగరం, (జనస్వరం) : విజయనగరం జిల్లాలో కరోనా ఉధృతంగా పెరుగుతున్న తరుణంలో తాత్కాలికంగా స్కూళ్ళు, విద్యాసంస్థలు మూసివేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్ పాలవలస యశస్వి గురువారం డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం, గురువారం కస్పా,

మిగతా 02లో..



# అర్టీఐ (సమాచార హక్కు చట్టం)

## ఎడిటోరియల్

సాధారణంగా మనం ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళిన, మనకు కావల్సిన సమాచారం పొందుట అంతా సులభం కాదు. దాదాపు చాలాచోట్ల లంచం ఇచ్చుకోనిదే ఫైలు కదలని పరిస్థితి. అదే సామాన్యుడు ఏ కార్యాలయానికి వెళ్ళినా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం అయితే చాలా కష్టంతో కూడుకున్న పని. వీటన్నింటిని పరిగణలోనికి తీసుకొని, భారత ప్రభుత్వం 2005 లో సమాచారహక్కుచట్టాన్ని రూపోందించినది. ఇది ఒక విధంగా చెప్పాలంటే, నిజంగా వినియోగదారుని చేతిలో రామబాణం లాంటిది. వినియోగదారులు అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిందేనని నిర్దేశిస్తుంది. ఇది అవినీతిని అంతంచేసే ఒక ప్రక్రియకు నాంది. ప్రముఖ ఉద్యమకారిణి అరుణారాయ్ చెప్పినట్లు "ప్రభుత్వ యంత్రాగం స్వచ్చందంగా ప్రజలకు సమాచారం అందించాలన్నదే సహచట్టం ప్రధానోద్ధేశం".

అంతర్జాలలో జీవోల ప్రతులను ఈ వెబ్ నుంచి పొందవచ్చు. www.goir.ap.gov.in రాష్ట్ర ప్రభుత్వం – www.apic.gov.in అలాగే కేంద్ర ప్రభుత్వం అయితే – www.cic.gov.in ఇది కేవలం కేంద్ర ప్రభ్యుత్వ కార్యాలయాలలో సమాచారం కోసమే. ఆఫీసులకు వెళ్ళలేనివాళ్ళు అంతర్జాలంలో సమాచారాన్ని వీటిద్వారా పొందవచ్చు. www.rtionline.gov.in దరఖాస్తుదారు ఏ కార్యాలయం నుంచైనా తనకవసరమైన సమాచారాన్ని 30 రోజులలోపు పొందవచ్చు. గడువులోగా సమాచారం రానియెడల ప్రజాసమాచార (పీఐఓ) అధికారికి రు.10/– రుసుం చెల్లించి దరఖాస్తు చేసి 30 రోజులలోపు సమాచారం పొందవచ్చు. ఫీజు కార్యాలయంలో చెల్లించి రశీదు పొందవచ్చు. లేదా పోస్టల్ ఆర్డర్ పోస్టాఫీసులో కొని జతపర్చాలి. నాన్ జుడీష్యల్ స్టాంప్ దరకాస్తునకు అంటించాలి. నాన్ జుడీష్యల్ స్టాంప్ కేంద్రప్రభుత్వ కార్యాలయాలల్లో చెల్లదు. 30 రోజులలోపు సమాధానం రానియెడల రాష్ట్రసమాచార కమిషన్ కు దరఖాస్తు చేస్తూ తను ఇంతకుముందు సమర్పించిన దరఖాస్తు నకళ్ళను జతపరచవలెను. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న జాతీయ పార్టీలు కూడా ప్రభుత్వ సంస్థల్లాంటివేనని, సమాచార హక్కుచట్టం వాటికి కూడా వర్తిస్తుందని జాతీయ సమాచార కమిషన్ తీర్పుయిచ్చింది. కానీ దేశంలోని పార్టీలు దీని అమలుకు వ్యతిరేకిస్తున్నాయి. ఇది అమలు పర్చిన నాడు దేశంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అవినీతిని సమ్మూళంగా నిర్మూలించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**సమాచార హక్కు :**

ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు (Right to Information). 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ఇంతకుముందు పార్లమెంటు, లేక విధాన సభ లేక విధాన పరిషత్ సభ్యులకు గల ఈ సౌకర్యాన్ని, ఈచట్టం ద్వారా ప్రజలందరికి కలిగింది, ప్రభుత్వ అధికారులు అడగకపోయినా వారంతట వారే విధివిధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 16 అంశాల గురించి సమాచారం ఇవ్వాలి. దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంచాలి.

**సమాచారం :**

రికార్డులు, పత్రాలు, మెమోలు, ఈ మెయిళ్లు, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు, ఉత్తర ప్రత్యుత్తరాలు, లాగ్ పుస్తకాలు, ఒప్పందాలు, నివేదికలు, నమూనాలు, తనిఖీ రికార్డులు మొదలైనవి. ఈ సమాచారం ఎలక్ట్రానిక్ రూపంలోనైనా వుండవచ్చు.

**ఉదాహరణకు :**

రేషన్ డీలరు కార్డులు, అమ్మకాల వివరాలు

ప్రాథమిక ఆరోగ్యకేంద్రము వార్షిక నిధులు, ఖర్చులు, లబ్దిదారుల వివరాలు

ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారులు, వారికి అందిన సహాయం

జిల్లా ప్రజా ప్రతినిధులు (ఎంపీ, ఎమ్మెల్యే) నియోజకవర్గ అభివృద్ధి నిధులు వినియోగపు వివరాలు

ఎన్నికల కమిషనర్ కార్యాలయం నుండి వివరాలు

ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తుల వివరాలు.. మొదలగునవి

ఏ ప్రభుత్వ యంత్రాంగము వద్దనున్న సమాచారమునైనను సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టము 2005 కల్పించుచున్నది. అంటే, సదరు సమాచారమును కలిగిన పనులు, పత్రాలు, రికార్డులు తనిఖీ చేసేందుకు, వాటి యొక్క నోట్సు తీసుకొనేందుకు, ధృవీకృత ప్రతులు పొందేందుకు, ఏదైనా పదార్ధము యొక్క ధృవీకృత నమూనాలు పొందేందుకు, కంప్యూటర్ లేదా ఏదైనా పరికరములో నిక్షిప్తము చేయబడిన సమాచారమును డిస్కెట్లు, ఫ్లాపీలు, టేపులు, వీడియో కేసెట్లు లేదా ఏ ఇతర ఎలక్ట్రానిక్ రూపములో గాని లేదా వాటి ప్రింట్లు గాని పొందేందుకు లేదా సమాచారమును సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టము అందుబాటులోకి తెచ్చినది.

**అన్వయింపులు :**

ప్రభుత్వం, న్యాయ, శాసన వ్యవస్థల సంస్థలు, ప్రభుత్వం ఇచ్చే పాక్షిక నిధులతో నడిచే సంస్థలు పౌరులు కోరిన సమాచారాన్ని ఇవ్వాలి. అంటే జిల్లాపరిషత్‌లు, పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీలు, కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, ఇతర రెవిన్యూ అధికార కార్యాలయాలు, విద్యాశాఖ, పౌరసరఫరాల శాఖ, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ బ్యాంకులు, సంస్థలు మొదలైనవన్నింటికి ఈ చట్టం అన్వయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా లేక గూఢచార సంస్థలకి మినహాయింపు వుంది. అయితే, అవినీతి ఆరోపణలు మరియు మానవ హక్కుల అతిక్రమణలకు సంబంధించిన సమాచార విడుదల సందర్భములో ఈ మినహాయింపు వర్తించదు. ఈచట్టము క్రింద కొన్ని నియమాల క్రింద సమాచారమును ఇచ్చేందుకు మినహాయింప ఉన్నది. అయితే, వాటిలో బహుళ ప్రజా ప్రయోజనం దృష్ట్యా సమాచారం ఇచ్చేందుకు కూడా అవకాశం ఉన్నది.

**పద్ధతి :**

సమాచారం అవసరమైన వారు, సంబందిత కార్యాలయం ప్రజా సమాచార లేక సహాయ ప్రజా సమాచార అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు తెల్ల కాగితంపై రాస్తే చాలు. వ్రాయటం తెలియకపోయినా సమాచారము సక్రమముగా కోరే అవగాహన లేకపోయినా సంబంధిత పౌర సమాచార అధికారి వారు తగిన సహాయము/ఏర్పాటు చేస్తారు. తెల్లకార్డున్న పేదలకు, గ్రామస్థాయి సంస్థల్లో అడిగే సమాచారానికీ దరఖాస్తు రుసుము లేదు. మండల స్థాయిలో రూ. అయిదు, జిల్లా స్థాయిలో రూ.పదికి మించి రుసుము వసూలు చేయరాదు. అడిగిన సమాచారం ఇవ్వడానికి అయ్యే ఖర్చు మాత్రం దరఖాస్తుదారు నుంచి వసూలు చేయవచ్చు. అడిగిన తరువాత నెల(గరిష్టం 30) రోజులు దాటితే, ఎంతటి సమాచారమైనా ఉచితంగా ఇవ్వాలి. దరఖాస్తు స్వీకరణ రసీదు తీసుకోవాలి. ఆ తేదినుండి 30 రోజుల లోగా సమాచారాన్ని ఇవ్వాలి. ఇవ్వలేకపోతే లేక తిరస్కరించినట్లయితే దానికి కారణాలను తెలపాలి. ఏ సమాచారము ఇవ్వకుండా దరఖాస్తుకు ప్రతిస్పందించకుండా ఉంటే 30 రోజులు ముగిసిన తరువాత ఆ దరఖాస్తును తిరస్కరించినట్లుగా భావించబడును. అంతకుముందు, సమాచార ప్రతిని అందజేయటానికి అయ్యే ఖర్చు చెల్లింపమని దరఖాస్తుదారుని కోరవచ్చు. అటువంటప్పుడు, దరఖాస్తు దారుడు డబ్బు చెల్లించటానికి అవసరమైన, తీసుకొన్న సమయాన్ని గడువునుండి మినహాయిస్తారు. తిరస్కరించిన లేదా ప్రతిస్పందించని దరఖాస్తు విషయములో లేదా ఇచ్చిన సమాచారములో లోపాలు, వాస్తవ విరుద్దాలు లేదా తప్పులు ఉన్నవని భావించేటట్లయితె దరఖాస్తుదారు సంబంధిత అప్పిల్లేట్ అధికారి వారికి అప్పటికి సమాచారము సక్రమముగా లేదా అసలు అందకపోతే సంబంధిత సమాచార కమీషన్ వారికి విహిత రీతిన అప్పీలు చేసుకొవచ్చు.

ఈ దిగువ సందర్భములలో ఏ వ్యక్తి అయిననూ సంబంధిత కేంద్ర సమాచార కమిషన్ / రాష్ట్ర సమాచార కమిషన్ వారికి నేరుగా పిర్యాదు చేయవచ్చు: ఏదేని ప్రభుత్వ యంత్రాంగములో సమాచారము కొరకు దరఖాస్తు సమర్పించేందుకు గాని అప్పీలు స్వీకరించేందుకు గాని సంబంధిత పౌర సమాచార అధికారి లేదా సహాయ పౌర సమాచార అధికారి లేదా అప్పిల్లేట్ అధికారి వారిని నియమించలేదను లేదా ఖాళీగా ఉందను కారణముపై స్వీకరించుటకు తిరస్కరించిన దరఖాస్తు విషయములో సమాచారము ఇచ్చేందుకు చెల్లించకోరిన ఫీజు అసంబద్ధముగా ఉన్నదని భావించినట్లయితే సమాచారము కోరుచూ నేరుగా సంబంధిత కేంద్ర సమాచార కమిషన్ / రాష్ట్ర సమాచార కమిషన్ వారికి దరఖాస్తు చేయరాదు.

సహ చట్టం వివరణలు సమాచారం ఇచ్చేందుకు చట్టంలో నిర్దేశించిన రుసుం మినహా ఇతరత్రా ఎలాంటి అదనపు ఫీజు దరఖాస్తుదారుల నుంచి వసూలు చేయకూడదని సమాచార ప్రధాన కమిషనర్ తేల్చి చెప్పారు. సాధారణంగా దరఖాస్తు రుసుం 10 రూపాయలు వసూలు చేయాలి. ఇది కాక ముద్రణ రూపంలో సమాచారాన్ని ఇస్తే ప్రతి పేజీకి 2 రూపాయలు చొప్పున ఫోటోస్టాట్ ఖర్చుల్ని కూడా వసూలు చేయవచ్చు. కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రం దీనికి మినహాయింపు ఉంటుందని సమాచార కమిషనర్ పేర్కొన్నారు.

ప్రత్యేకంగా పుస్తకాలు, మ్యాప్‌లు, ప్లాన్లు, డాక్యుమెంట్లు సమకూరిస్తే ఇందుకు సంబం ధించిన రుసుంను దరఖాస్తుదారుడి నుంచి వసూలు చేయవచ్చు. అలాగే సమాచారాన్ని తపాలా ద్వారా పంపితే అందుకయ్యే ఖర్చుల్ని కూడా దరఖాస్తుదారుడే చెల్లించాల్సి ఉంటుంది.

ప్రభుత్వాధికారులు, ఉద్యోగుల ఆస్తిపాస్తుల వివరాలు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుదారులకు తప్పనిసరిగా ఇవ్వాలి.

ఆలిండియా సర్వీసుల (విధుల నిర్వహణ) చట్టం – 1968 లోని 16వ నిబంధన ప్రకారం ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఎఫ్.ఎస్ అధికారులు తమ స్థిరాస్తుల వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలి. అధికారుల ఆస్తివివరాల గురించి సమాచార హక్కు చట్టం కింద సమాచారం ఇవ్వాల్సిందేనని కేంద్ర సమాచార కమిషన్, న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ తీర్పులిచ్చింది.

**కొంతమంది వినియోగదారుల విజాయాలు :**

రైలులో భోజనం పెడతామని డబ్బులు వసూలుచేసి భోజనం అందించనందుకు రైల్వే నుంచి రు.500 నష్టపరిహారం, భోజనం డబ్బు వసూలు చేయటం అయినది.

కొత్తబస్సులో షిర్డీ ప్రయాణం అనిచెప్పి డొక్కు బస్సువేసి యాత్రికులను ఇబ్బందిపెట్టిన ప్రైవేట్ ట్రావెల్ ఏజంట్ మీద వినియోగదారుల కోర్టులో కేసువేసి తనతోపాటు పదిమందికి పరిహారం ఇప్పించడం జరిగింది.

బిల్లు కట్టినా టెలిఫోను కనెక్షన్ తీసివేసినందుకు ఆ విభాగం మీద కేసువేసి నష్టపరిహారం పొందారు.

అధిక బిల్లు వేసి ఒక వృద్ధురాలుని క్షోభ పెట్టినందుకు ఆమె తరపున కేసు వేసి రు.10,000 నష్టపరిహారం మరియు ఆఫీసుకు 20 సార్లు తిప్పినందుకు రు.2000 మరియు కోర్టు ఖర్చులకు రు.1000 ఇప్పించడం జరిగింది.

కనీసమొత్తం బ్యాంకు ఖాతాలో లేనందుకు ప్రతినెలా పెనాల్టీ రుసుము తగ్గించినందుకు కర్ణాటక బ్యాంకు నుండి నష్టపరిహారం రు.1500/– పొందారు.

కనీస మొత్తం పెరిగినపుడు ఖాతాదారునకు తప్పక తెలపాలి తీర్పు వచ్చింది.

1994–99 పన్ను డివిజన్ విభగానికి సంబందించి గడ్డిఅన్నారంలో ఒకేసారి 400% పెంచినందుకు న్యాయపోరాటం జరిపి, పన్ను తగ్గించేవరకు ప్రభుత్వంతో పోరాడారు వెంకటేశ్వర్లు. దీనివలన 6500 భవన యజమానులకు సుమారు ఒక కోటి నలభై లక్షలు లబ్ధి చేకూరింది.

హైదరాబాద్ మహా నగరంలో సినిమా టికెట్‌తో పాటు, అంతర్జాల వసూల ఛార్జీలు అధికంగా చేస్తున్నారని సమాచార హక్కు చట్టం ఉపయోగించి, విజయ్ గోపాల్ అనే యువకుడు బుక్ మై షో (Book My Show) నుండి పెనాల్టీని పొందాడు. అలాగే హైదరాబాద్ నగరంలోని వస్త్ర దుకాణాలు, విద్యా సంస్థలు.. ఎక్కడబడితే అక్కడ అనవసర హోర్డింగ్ లు ఏర్పాటు చేయడంతో, ఈ చట్టం ద్వారా వాటిని అరికట్టారు.

ఈ చట్టాన్ని ప్రతి పౌరుడు సమగ్రంగా అవగాహన చేసుకొని, వారి పరిధిలో జరిగే అవకతవకలను నిరోదించడంతో పాటు, ప్రభుత్వ నియమాలను అతిక్రమించే వారిని/సంస్థలను అరికట్టవచ్చు. ఇది ప్రతి సామాన్యుడు దగ్గర ఉండే అస్త్రం లాంటిది.

#Written By
కొన్నిపాటి రవి
ట్విట్టర్ ఐడి : @KPR_india

# బడులు మూస్తారా? మూయించాలా?

(మొదటి పేజీ తరువాయి)

బిపిఎం స్కూల్లతో పాటు పలు స్కూళ్లను సందర్శించారు. స్కూళ్లల్లో విద్యార్థులకు, శానిటేజర్, మాస్కులు ఏర్పాటు చేయకుండా కోవిడ్ నిబంధనలు పాటించకుండా ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు. పిల్లల పట్ల ఇంత నిర్లక్ష్యమా అని ఈ విపత్కర పరిస్థితుల్లో తాత్కాలికంగా కొద్దిరోజులు స్కూళ్ళు మూసివేయాలని, పిల్లలకు ఆన్లైన్ తరగతులు పెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే స్కూళ్లను మూయించే బాధ్యత జనసేన తీసుకుంటుందని, ఇందులో భాగంగా శుక్రవారం స్కూళ్ళు మూసేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. జనసేన ముఖ్యఉద్దేశ్యం కేవలం పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కరోనా సోకకుండా ఉండేందుకు మాత్రమేనని, ఇందులో రాజకీయాలకు తావులేదని, దీనికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలన్నారు.

# కార్మికులకు వేతనాలు చెల్లించరా..?

### టెక్కలి జనసేన నాయకులు

**టెక్కలి, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లాలో ఉన్నటువంటి మంచి నీటి ప్రాజెక్ట్స్ లో పని చేస్తున్న కార్మికులకి 23 నెలలుగా జీతాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి సమస్యలుపై వెంటనే స్పందించి 23 నెలలు జీతాన్ని ఇప్పించాలని, టెక్కలి మంచి నీటి ప్రాజెక్ట్ ఏరియాలో సమావేశమై జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో కార్మికులకు బాసటగా పాల్గొన్న జనసేన నాయకులూ కూరాకుల యాదవ్ మాట్లాడుతూ దాహం తీర్చే వాడి ధాతృతత్వానికి కష్టం వచ్చిందని కార్మికులకు చెల్లించవలసిన పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. అన్ని విభాగాల కార్మికులు ఐక్యం అవ్వాల్సిన సమయం వచ్చిందన్నారు. పలాస నాయకులు హరీష్ కుమార్ శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 30 సంవత్సరాలుగా జిల్లాలో ఉన్నటువంటి ఈ మంచి నీటి ప్రాజెక్ట్స్ లో పనిచేస్తున్న కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని, ఎలాంటి కార్మిక చట్టాలు వీరికి అమలు చేయడం లేదని ప్రభుత్వమే కార్మిక చట్టాలను అతిక్రమిస్తే ఎలా అని వీరందరికీ వెంటనే ప్రభుత్వ ఉద్యోగులలగా గుర్తించి పిఎఫ్, ఈఎస్ఐ లాంటి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసారు. మెట్ట అవినాష్ మాట్లా డుతూ ఇటీవల చనిపోయిన సోంపేటకు చెందిన ఉద్దాన నీటి



ప్రాజెక్టు కార్మికుడి కుటుంబానికి జనసేన పార్టీ తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్మికులు భవిషత్తులో చేయబోయే పోరాటాలకు జనసేనపార్టీ తరపున సంపూర్ణంగా వారు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సి.హెచ్ వెంకటరమణ, రాయల్ సునీల్, రాష్ట్ర నీటి ప్రాజెక్ట్స్ కార్మికుల కార్యవర్గ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# పెనుకొండ నియోజకవర్గ జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

**పెనుకొండ, (జనస్వరం) :** అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెనుకొండ నూతన మండల కన్వీనర్ గా ఎన్నికైన మహేష్ ను సన్మానించారు. ఈ సందర్బంగా మండల కన్వీనర్ మహేష్ మాట్లాడుతూ మండల కన్వీనర్ గా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి జిల్లా అధ్యక్షులు వరుణ్‌కి, నియోజకవర్గ, నాయకులకు కృతజ్ఞతలు తెలియచేసారు. మండలంలోని ప్రతి గ్రామంలో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం అయ్యేలా చూసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గనాయకులు కుమార్, రాష్ట్ర చేనేత నాయకులు ఎర్రిస్వామి, జిల్లా కార్యదర్శి సురేష్, రొద్దం నాయకులు జుబేర్, రొద్దం కన్వీనర్ గంగాధర్, సోమందేపల్లి కన్వీనర్ జాబిల్లా, గోరంట్ల నాయకులు వెంకటేష్, పెనుకొండ లోకేష్, హర్ష, మంజునాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విశాఖలో గంజాయిని అరికట్టాలి

### జనసేన నాయకుల ధర్నా




**విశాఖపట్నం (జనస్వరం) :** జిల్లాను గంజాయి హబ్‌గా మార్చిన ఘనత వైసీపీదేనని విశాఖ పశ్చిమ నియోజకవర్గ జనసేన నాయకులు ధర్మేంద్ర అన్నారు. గతంలో విశాఖ అనగానే ఆర్కే బీచ్, అరకు అందాలు, విశాఖ ఉక్కు గుర్తొచ్చేవని, ఇపుడు దేశం నలుమూలల ఎక్కడ గంజాయి దొరికిన దాని మూలాలు విశాఖ ఏజెన్సీ నుంచే అవ్వడంతో విశాఖ జిల్లాకు అలాగే రాష్ట్రానికి చెడ్డ పేరు తెస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వాన్ని అలాగే కొంతమంది స్థానిక వైసీపీ నాయకులని ఏకీ పారేశారు. ఇది ఒక ఆదాయ వనరుగా, అలాంటి నాయకుల స్వార్థం వల్ల గిరిజన యువత తీవ్రంగా నష్టపోతుంది. గిరిజన యువతకు ప్రభుత్వం ఉపాధి అవకాశం, వాళ్ళకి భరోసా కల్పించాలి కానీ వాళ్ళకి ప్రభుత్వం నుంచి ఎలాంటి భరోసా లేదు. ఈ పరిస్థితుల్లో గిరిజన యువత తప్పు దారిన పడుతున్నారని యుద్ధప్రాతిపదికన ఈ యొక్క గంజాయి సాగుని నిర్మూలించాలని జనసేన నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీకాంత్, శివ, నగేష్, మూర్తి, తిరుమల రెడ్డి, ప్రకాష్, కిరణ్, సందీప్, గని, సతీష్, తులసి లక్ష్మణ్, గౌతమ్, రాజేష్ పాల్గొన్నారు.

# బ్యానర్‌ను చింపగలరేమో కానీ, మనసులోని భావజాలాన్ని చిదిమేయలేరు

### జనసేన నాయకులు డాక్టర్ యుగంధర్ పొన్న



**వెదురుకుప్పం, (జనస్వరం) :** మండలంలోని మారేపల్లి గ్రామం వద్ద బ్యానర్‌ను చింపివేసిన సందర్భంగా "మలినమైన చేతులు మాలిన్యం లేని తనువును తాకినందుకు తనివితీరా తనువును తడిసే" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న పవన్ కళ్యాణ్‌కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ కార్యకర్త ఏలుమలై జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరడం శుభ పరిణామమని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బ్యానర్ ను చెప్పగలరేమో గాని భావ జాలాన్ని చిది మేయలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ స్వాతంత్రోద్యమ వారసత్వమని, ఇది అందర్నీ గౌరవిస్తుంది, ప్రేమిస్తుందని తెలిపారు. బ్యానర్‌ను చింపిన వ్యక్తిని, దానిని ప్రోత్సహించిన వారిని కోర్టు మెట్లు ఎక్కించగలను, కానీ మాది మానవత్వం మూర్తీభవించిన పార్టీ అన్ని వేళల, ఎల్లవేళల ఆదర్శంగా ఉండేది జనసేన పార్టీయే అని ఉద్ఘాటించారు. వైసీపీ నాయకులు బ్యానర్లు కడితే దానిని చూసి మేము ఆనందిస్తామేతప్ప, ఇసుమంత అయినను బ్యానర్ను చంపాలనే ఆలోచన కానీ, దురుద్దేశ పూర్వకమైన దురాలోచన కానీ మాకు కలుగదు. వైఎస్సార్ విగ్రహాలను అక్కడక్కడ ధ్వంసం చేస్తే దానిని ఖండిస్తూ ఇలాంటి వాటిని ప్రోత్సహించకూడదు, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలపారు. జనసేన పార్టీ తరఫున ఇలాంటి దుశ్చర్యలను ఖండించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ తరఫున కోరుకునేది, ప్రతి ఒక్కరి భావ ప్రకటన స్వేచ్ఛను హరించకుండా గౌరవిద్దాం, అది బ్యానర్ వేయడంలోనూ, విగ్రహాలు నెలకొల్పడంలోనూ సామరస్యపూర్వకమైన ధోరణి ప్రదర్శించాలని తెలియజేశారు. ఒకరిని ఒకరు గౌరవించుకుందాం, ఇలాంటి సంఘవిద్రోహ చర్యలకు ముగింపు పలకాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పురుషోత్తం, గౌరవ అధ్యక్షులు మధు, సీనియర్ నాయకులు యతీశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి వేణు, ముని కార్వేటినగరం మండల గౌరవ అధ్యక్షులు భాను చందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్, కార్యదర్శి మహేష్, మోహన్ రెడ్డి, మండల జనసేన పార్టీ నాయకులు గుణ, ఉదయ్, శంకర్, వెంకటాద్రి, యుగంధర్, జనసైనికులు పాల్గొన్నారు.

## నారీస్వరం

# ఆంధ్రా ఆర్థిక సంక్షోభం

పోలవరం ప్రాజెక్టు - ఆర్థిక సంక్షోభం
ఉద్యోగ కల్పన - ఆర్థిక సంక్షోభం
ఉద్యోగ భద్రత - ఆర్థిక సంక్షోభం
రోడ్లు వేయడం - ఆర్థిక సంక్షోభం

ఇలా రాష్ట్రంలోని ఏ సమస్య కోసం అడిగినా, ప్రభుత్వం చేయాల్సిన అభివృద్ధి గురించి అడిగినా ప్రభుత్వ మంత్రులు, వైసిపి ఎమ్మెల్యేలు చెబుతున్న ఒకే ఒక మాట ఆర్థిక సంక్షోభం...

ఉట్టికి ఎగరలేనమ్మ... స్వర్గానికి ఎగిరిందంట" అలా ఉంది ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు... ఓవైపు రాష్ట్రం ఆర్థిక సంక్షోభం కారణంగా కష్టాల్లో ఉందంటూ మీడియా ముందు మంత్రులు ఆర్థిక మంత్రి సీఎంతో సహా ఎప్పటికప్పుడు ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తున్న తరుణంలో ఇటీవల రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు ఫిషింగ్ హార్బర్లపై జరిగిన సమీక్షలో భాగంగా సీఎం జగన్ రెడ్డి జిల్లాకు ఎయిర్పోర్ట్ నిర్మించాలని సూచనప్రాయంగా చెప్పడమే తరువాయి క్యాబినెట్ మీటింగ్‌లోనూ ఈ నిర్ణయాన్ని ఆమోదించారు.. రోడ్లు వేయడానికి బాగోని ఏపీ ఆర్థిక పరిస్థితి జిల్లాకు ఎయిర్పోర్ట్ నిర్మించడానికి బాగుందా !?? అంధకారంగా ఉన్నా ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి తెలిసి కూడా జిల్లాకి ఒక ఎయిర్ పోర్ట్ ను ఎలా నిర్వహిస్తారు అనేది ఎవరికి ఊహకందని అంశంగా మారింది... అసలు రిపోర్టు వల్ల పేద, మధ్యతరగతికి చెందిన ప్రజలకు ప్రయోజనం ఏంటి అనే ప్రశ్న సర్వత్ర ఉత్పన్నమౌతుంది. అడుగుకో గుంత గజానికో గొయ్యిలా ఉన్న ఏపీలో రోడ్డు వ్యవస్థ. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలతో పాటు ఏపీ కు వివిధ రూపాల్లో అందిస్తున్నామని రాష్ట్ర విభజన తర్వాత 2014- 15 ఆర్థిక సంవత్సరం నుంచి 2021- 22 వరకు గత ఎనిమిదేళ్లలో ఏపీ కు పన్నుల వాటా కింద మొత్తం ? 4,40985 కోట్ల ఆర్థిక వనరులు అందించామని, రెవెన్యూ లోటు పెరగడానికి అమ్మఒడి ఉచిత విద్యుత్ లాంటి పథకాలు కారణం అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడంతో ఏపీ ప్రభుత్వం సంక్షేమం పేరు చెప్పి చేస్తున్న దుబారా ఖర్చుల విషయం స్పష్టంగా తెలుస్తుంది. రాష్ట్రానికి జీవనాడి అయినా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి గాని, రైతుల దగ్గర కొన్న ధాన్యానికి చెరుకు ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వడం విషయంలోనూ, కరోనాతో చనిపోయిన వారి కుటుంబాలకు కూడా పరిహారం చెల్లించలేని స్థితిలో ఉండి కూడా ప్రభుత్వం సామాన్యుడి అవసరాలు తీర్చలేని ప్రభుత్వం జిల్లాకు ఎయిర్ పోర్ట్ అంటూ కాకమ్మ కబుర్లు చెబుతూ రాష్ట్రంలోని ప్రధాన సమస్యలను పక్కదారి పట్టేస్తుంది. సంపద సృష్టించడం చేతకాక ఓటీఎస్ పేరుతో పేద ప్రజల దగ్గర అ బలవంతపు వసూలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ఆఖరికి చెత్త మీద, డ్రైనేజీ మీద కూడా పన్నులు వేసి నడ్డి విరుస్తున్నారు. అలాంటిది జిల్లాకు ఎయిర్ పోర్ట్ అనేది సామాన్యుడికి ఉపయోగపడేనా అని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటే మంచిది. జీతాలకు డబ్బులు లేవు, రోడ్ల మరమ్మతులకు నిధులు లేవు అని చెప్పి ఉన్న సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి మన ప్రభుత్వానిది. జిల్లాకో ఎయిర్పోర్ట్ సాధ్యమేనా..? తాజాగా జిల్లా వికేంద్రీకరణ అంటూ 13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్చేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఇప్పుడు 13 జిల్లాల్లో ఎయిర్ పోర్ట్ లో పెడతారా ? లేక 26 జిల్లాలో ఎయిర్పోర్టు కడతారా..? అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.

సామాన్యుడు నిత్యం తిరిగే రోడ్డులలో ఉన్న గోతులు బాగు చేయకుండా ఎయిర్ పోర్ట్ లో కడతాము అంటూ రియల్ ఎస్టేట్ కోసం వైసీపీ ప్రభుత్వం సామాన్యుని మోసం చేస్తుంది అని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది... అసలు జిల్లాల పునర్విభజన జరగాలంటే ఆయా జిల్లాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్‌కి ఒక్కొక్క జిల్లాకి? 400కోట్లు అంటే 26 జిల్లాలకి కలిపి? 10600 కోట్లు ఖర్చవుతుంది. 13 జిల్లాల పరిపాలన వ్యవస్థ సిబ్బంది ఇప్పుడు సుమారుగా రెట్టింపు అవ్వాలి కదా!

**ఒక్కో జిల్లాకు ఒక్కో ఐఏఎస్**

ఇంతకు 13 అనుకుంటే ఇప్పుడు 26 ఇలా చాలా విభాగాలు రెట్టింపు అవ్వాలి జీతాలు ఇవ్వగలరా! అనే ప్రశ్న సర్వత్ర ఉత్పన్నమవుతుంది.

- టీం నారీస్వరం

## బొబ్బిలి గ్రామాల్లో జనసేన నాయకుల పర్యటన



**బొబ్బిలి, (జనస్వరం) :** విజయనగరం జిల్లా, బొబ్బిలి నియోజకవర్గం, కింతలవానిపేట గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి కార్యక్రమాల నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు, జనసేన నాయకులు, జనసైనికులు కింత లవానిపేట గ్రామంలో పర్యటించి ప్రజలతో సమావేశమై ఎన్‌సీఎస్ షుగర్ ఫ్యాక్టరీ, ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఆ గ్రామస్తులు గురౌతున్న సమస్యలను తెలుసుకుని, వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని, సమస్యల పరిష్కారం కోసం న్యాయ పోరాటం చేస్తామని భరోసా ఇచ్చారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జనసేనపార్టీలో చేరికలు



**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** మండలంలోని హూలికళ్ళు, విట్లంపల్లి గ్రామాల నుంచి 25 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. వీరందరికి జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా జనసేన పార్టీలోకి చేరిన జనసైనికులకి పార్టీ సిద్ధాంతాలు, పార్టీ బలోపేతం గురించి ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఏ విధంగా కృషి చేయాలో అనంతపురం జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ షేక్ మొహిద్దీన్ దిశా నిర్దేశం చేశారు. అనంతరం జే6 న్యూస్ ఛానల్ క్యాలండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజు, షేక్ తార, వంశి, జాకీర్, శివ, లోకేష్, శ్రీనివాసులు, ధను, చరణ్, జనసైనికులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆందోళనకు జనసేన మద్దతు



**అనంతగిరి, (జనస్వరం) :** ఉద్యోగుల ఆందోళనలకు జనసేన పార్టీ మద్దతు ఉంటుందని అనంతగిరి మండల జనసేన అధ్యక్షులు సిహెచ్ మురళి. పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల పీఆర్సీపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఖండించారు. సీఎం పాదయాత్రలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పిఆర్సి అర్ధాన్ని మార్చి వేశారు. ఉద్యోగుల పరిమితి పెంచమని వారు ఏనాడూ అడగ లేదన్నారు. పదవి వీరమణ పొందిన వారికి 20 లక్షల నుండి 70 లక్షల వరకు పేమెంట్ చేయాలన్నారు. దాని నుండి తప్పించుకోవడానికి ఈ పెంపు అని అన్నారు. దీనివల్ల నిరుద్యోగ యువత తమ అవకాశాలను పోగొట్టుకుంటున్నారు 7 డిఎల్‌లు బాకీ ఉన్న ప్రభుత్వాన్ని ఏనాడూ చూడలే దని, అది ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఉద్యోగులు కూడా ప్రభు త్వంలో భాగమేనన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకి ఉద్యోగ భద్రత కల్పించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఉద్యోగ సంఘాలను ఆదుకోవాలని పార్టీ మండల అధ్యక్షులు సిహెచ్ మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సింహాద్రి పాల్గొన్నారు.

# రోడ్లకు మరమ్మత్తులు చేయలేని ప్రభుత్వం వైసీపీ మాత్రమే..

### జనసేన నాయకులు నలిశెట్టి శ్రీధర్



**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, స్థానిక జనసైనికులతో కలిసి నల్లపురెడ్డి పల్లి, మురుగల్ల, కనుపూరు పల్లి గ్రామాలను, ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రానికి కలిపే గుంతల మయమై, ప్రయాణానికి దుర్భరంగా తయారైన రహదారిని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, రోడ్లకు గుంతలు పూడ్చి, రహదారులను ప్రజలకు ఉపయోగపడేలా తయారు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. న్యాయ వ్యవస్థతో, సహా పలు ప్రజాస్వామ్య వ్యవస్థలపై కొందరు సోషల్ మీడియా వేదికగా దాడికి పూనుకోవడం అత్యంత శోచనీయమన్నారు. కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో తమ ప్రాణాలకు తెగించి సేవ చేసిన వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, పోలీసు శాఖతో సహా, పలు ప్రభుత్వ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల కృషి ఎంతో ప్రశంసనీయమన్నారు. చివరికి తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయ వ్యవస్థపై కూడా హేయమైన రీతిలో సోషల్ మీడియా వేదికగా దాడులకు దిగడం ఎంతో శోచనీయమన్నారు. ఇటువంటి వారిపై ప్రభు త్వం కఠినచర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ప్రాణాలను పణం గా పెట్టి కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో సేవలందించిన ఉద్యోగులు, తమ న్యాయమైన కోర్కెల సాధనకై ఉద్యమ బాట పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వారికి అండగా జనసేన పార్టీ నిలుస్తుందని తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను పరి ష్కరించాలని, సమ్మె దిశగా తమ పయనాన్ని కొనసాగిస్తున్న ఉద్యోగులతో చర్చలు జరిపి తగి న పరిష్కారాన్ని కనుగొనాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు పత్తిపాటి ప్రవీణ్‌తో సహా పలువురు జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## విప్లవతేజం నేతాజీ

### జనసేనపార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి



**విజయనగరం, (జనస్వరం) :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయ నగరం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పాలవలస యశస్వి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి జనసేన నాయకురాలు యశస్వి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిష్టాత్మకరమైన ఇండియన్ సివిల్ సర్వీసును తృణప్రాయంగా వదిలి భరతమాత ద్రాస్యశృంఖాలను విడిపిం చుటకై స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న దేశభక్తుడు నేతాజీ అని, జయ ంతి కలిగి వర్ధంతి లేని మహనీయులు సుభాష్ చంద్రబోస్ అని, ఆయన ధైర్యసాహసాలను అభివర్ణించారు. అటువంటి మహనీయులు నేతాజీ ప్రతీ భారతీయునికి ఆదర్శప్రాయులని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయ కులు త్యాడ రామకృష్ణారావు(బాలు), మోపాడ అనిల్ కుమార్, బొబ్బాది చంద్ర నాయుడు, కిలారి ప్రసాద్, కులదీప్, రవికుమార్, సాయి, శ్రీను పాల్గొన్నారు.

## జనసైనికుల ఆర్థిక సాయంతో టిఫిన్ బండి ఏర్పాటు

**గోపాలపురం, (జనస్వరం) :** ఇటీవల ఇల్లు దగ్ధం అయ్యి తమ జీవనాధారమైన టిఫిన్ బండి కాలిపోవడంతో పాటు ఆస్తి నష్టం కలిగి నిరాశులైన కుటుంబానికి పశ్చిమగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం తెలికిచర్ల జనసైనికులు ఆర్థిక సాయంతో తాడేపల్లిగూడెం జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా మహిళ కుటుంబానికి సుమారు రూ.50,000ల ఖర్చుతో టిఫిన్ బండి, సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల మండల నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి యంట్రపాటి రాజు, కార్యదర్శి అచ్చుత సత్యనారాయణ, కార్యదర్శి మద్దాల మణి కుమార్ తాడేపల్లిగూడెం జనసేన వీరమహిళా విభాగం చైర్మన్ కాసిరెడ్డి మధులత, ఇజ్జురోతు నాగసత్యనారాయణ(సత్తిబాబు), చోడసాని బాపినీడు, వీరమహిళ తలారి సౌజన్య, ఉనమట్ల రమేష్, మేకా శ్రీనివాస్, గోపిశెట్టి బోడియ్య, కంకిపాటి సువర్ణ రాజు, పదిలం దుర్గారావు పాల్గొన్నారు.



## విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వాలి

### జనసేన నాయకులు గానిగ బాషా



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** రాష్ట్రంలో కరోనా కేసులు రోజు రోజుకు ప్రమాదకరంగా పెరుగుతున్న ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ లేకుండా పాఠశాలలు నిర్వహించడం వలన కరోనా బారిన పడుతున్న పిల్లల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుందని విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వాలని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇంఛార్జ్ గానిగ బాషా తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన గోనె గండ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కరోనా కేసుల పెరుగుదల వలన పిల్లల తల్లితండ్రులు భయాందోళనకు గురవుతున్నారని, చాలా వరకు పాఠశాలలకు పిల్లలను పంపించడం లేదని, కరోనా బారినపడి బాధపడుతున్న పిల్లల సంఖ్య క్రమంగా పెరుగుతుం దని వైద్య నిపుణులు చెబుతున్నప్పటికి తమ బిడ్డల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిగణించి కరోనా తగ్గుముఖం పట్టే వరకు పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీవర్ సర్వేలు చెబుతున్న విషయాలు ఆందోళన కలిగిస్తున్నా యని, ప్రతి నలుగురిలో ఒకరు బాధపడుతున్నారని గణాంకాలు చెబుతు న్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉం చి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఒక్కరోజులోనే 14 వేలకు పైగా కేసులు వచ్చాయని కరోనా కేసులు పెరిగినపుడు విద్యాసంస్థలను మూసివేయడం గురించి చూద్దామని చెప్పిన విద్యా శాఖ మంత్రికి కేసుల పెరుగుదల కనిపించ దం లేదా అని ప్రశ్నించారు.

## జనసైనికుడికి ఆర్థిక సాయం



**నరసన్నపేట, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేట నియోజకవర్గం లింగలపాడుకి చెందిన జనసైనికుడు రమణమూర్తికి ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ అయ్యి కాళ్ళకు ఆపరేషన్ జరిగి 45 రోజులు కదలలేని పరిస్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్నా నర్సన్నపేట యువనాయకులు పంతుల జైరాం జనసైనికుడిని పరామర్శించి రూ.10000లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరోనా బారిన విద్యార్థులు




## కర్నూల్ జిల్లా నాయకులు పవన్ కుమార్

**కర్నూలు (జనస్వరం) :** రాష్ట్రంలో కరోనా కేసులు రోజు రోజుకు ప్రమాదకరంగా పెరుగుతున్న ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ లేకుండా పాఠశాలలు నిర్వహించడం వలన కరోనా బారిన పడుతున్న పిల్లల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుందని జనసేన పార్టీ కర్నూల్ జిల్లా నాయకులు పవన్ కుమార్ తెలిపారు. కర్నూలులో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కరోనా కేసుల పెరుగుదల వలన పిల్లల తలితండ్రులు భయాందోళనకు గురవుతున్నారని, చాలా వరకు పాఠశాలలకు పిల్లలను పంపించడం లేదని కరోనా బారినపడి బాధపడుతున్న పిల్లల సంఖ్య క్రమంగా పెరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వం కనీసం తమ బిడ్డల ఆరోగ్యం విషయంలో తల్లి తండ్రులు పడుతున్న ఇబ్బందులను పరిగణించాలి. కరోనా తగ్గుముఖం పట్టే వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు, ఫీవర్ సర్వేలు చెబుతున్న విషయాలు ఆందోళన కలిగిస్తున్నాయని ప్రతి నలుగురిలో ఒకరు బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో తగినన్ని టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉంచి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. మొన్న 4 వేల కేసులు నేడు 14 వేలకు పైగా కేసులు వచ్చాయని ఇలాగే కొనసాగితే వైద్యులు ఆసుపత్రి సిబ్బంది కూడా కరోనా బారినపడితే వైద్యసేవలకు అవాంతరాలు ఎదురవుతాయని హెచ్చరించారు. ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించకుండా కొనసాగిస్తే రోజువారి హాజరు సంఖ్య తగ్గుతుందని చివరకు ప్రభుత్వం ఇచ్చే అమ్మ ఒడి పథకానికి అర్హుల కంటే అనర్హులు ఎక్కువవుతారని అందుకే సెలవులు ప్రకటించడంలో జాప్యం చేస్తున్నారేమో అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మౌలాలి, నాగ, అనిల్, సతీష్ పాల్గొన్నారు.

## విలేఖరులతో పెనుకొండ
## జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం



**పెనుకొండ, (జనస్వరం) :** అనంతపురం జిల్లా పెనుగొండ నియోజకవర్గం పరిగి మండలంలో జిల్లా సంయుక్త కార్యదర్శి మోద శివ ఆధ్వర్యంలో పరిగి మండల విలేఖరుల మిత్రులతో జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పరిగి ఎస్ఐ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ సమాజంలో అందరి కంటే ముందు ఉండి ఏ సమయంలోనైనా ఎక్కడికైన చురుగ్గా వెళ్లి విషయం సేకరిస్తూ సమాజానికి అందించేది విలేకరులని తెలిపారు. జర్నలిస్ట్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ సేవా కార్యక్రమాలు చేసిన ప్రజా సమస్యలపై పోరాడిన దాన్ని మేము తప్పకుండా సమాజానికి తెలియజేస్తామని తెలిపారు. ఎంతో మంది యువత ఇక్కడకు వచ్చారని.. మంచి నాయకుడిగా ఎదగాలని.. పెద్దవాళ్లు సలహాలతో రాబోయే రోజుల్లో నాయకులుగా మీరు ఎదగాలన్నారు. జర్నలిస్టుల సమస్యలపై తెలియజేస్తూ మేము పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కాదు మా కష్టాలు ఎవరికీ చెప్పలేకపోతున్నామని, సరైన జీతాలు లేక కుటుంబంలో పడుతున్న కష్టాలు ఎవరికి తెలియజేయలేకపోతున్నామనిన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు చేతులు మీదుగా పరిగి మండలం విలేఖర్లకు జెర్కీ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల కన్వీనర్ సురేష్, నారాయణస్వామి, మధు, రమేష్, అశ్విత, శివ శంకర్, హనుమంతు, నాగేష్, మహేష్, ఆనంద్, విజయ్, మైలార్ప్ప, పాపన్న, నరసింహ మూర్తి, నారాయణ, మిట్టపల్లి రవి, అంజప్ప, అశోక్, నవీన్, చరోపల్లి శ్రీ రామ్, జేబీ తేజ, ఈశ్వర్ తదితురులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సిద్ధాంతాల క్యాలండర్లను పంపిణీ



**పాకాల, (జనస్వరం) :** జనసేన పార్టీ సిద్ధాంతాలు గడప గడపకు చేరేలా ముద్రించబడిన 2022 క్యాలండర్ లును జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎం. నాసీర్ ఆధ్వర్యంలో పాకాల మండలం దామల చెరువు గ్రామంలో ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన 2024లో అధికారంలోకి వస్తే జరిగే మేలును, పవన్ కళ్యాణ్ ఆశయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాకాల మండల అధ్యక్షులు గురునాథ్ తలారి, జనసేన నాయకులు నాగూరు బాషా, చరణ్, షాజహాన్, రహంతుళ్ళ, మస్తాన్, నౌమూన్, చాంద్ బాషా, సుబ్రహ్మణ్యం, చలపతి, అహ్మద్, జనసైనికులు పాల్గొన్నారు.

## టెక్కలి గ్రామాల్లో జనసేన పార్టీ పర్యటన



**టెక్కలి, (జనస్వరం) :** జనసేన పార్టీ బలోపేతంలో భాగంగా టెక్కలి మండలం సతివాడ గ్రామంలో టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ పర్యటించారు. అలాగే గ్రామస్తులను, గ్రామ పెద్దలను, యువతను కలసి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జనసేన నాయకులు లాయర్ రాంప్రసాద్, కొత్తూరు హరి, క్రాంతి, స్వాదీన్, దాసరి బాపూజీ, శ్యామ్, ప్రసాద్, సూర్యప్రకాష్‌లు పాల్గొన్నారు.

## రంగస్థల కళాకారులకు జనసేన సంపూర్ణ మద్దతు
### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి

**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం జిల్లా రంగస్థల కళాకారుల సంఘం వారు, కళాకారుల కష్టాలను, ప్రభుత్వం చింతామణి నాటికను ప్రదర్శించకూడదని ఇచ్చిన జీఓ ప్రవేశపెట్టి కళాకారుల పొట్టమీద కొట్టారని, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పాలవలస యశస్విని విజయనగరం కలెక్టరేట్ వద్ద కళాకారులంతా కలసి తమ గోడును తెలిపారు. ఈ సందర్భంగా యశస్వి కళాకారులతో మాట్లాడుతూ చరిత్రాత్మకమైన చింతామణి నాటకం ప్రభుత్వం నిషేధించి, కళాకారుల పొట్టకొట్టిందని, కళాకారులకు జనసేన పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఈ విషయాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టిలో పెడతానని తెలుపుతూ వారికి మద్దతు పలికారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం కళాకారులను ఆదుకోగా, ఇలా ఇబ్బందులు పెట్టడం సరికాదని, చింతామణి నాటకం ప్రదర్శించకూడదన్న జీఓ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలి
### సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చిన జనసేన నాయకులు



**చంద్రగిరి, (జనస్వరం) :** కరోనా కేసులు ప్రమాదకరంగా పెరుగుతుంటే పాఠశాలలు నిర్వహిస్తున్నఈ ప్రభుత్వము పిల్లలు కరోనా బారిన పడకుండా ఫిబ్రవరి రెండో వారం వరకు విద్యాసంస్థలు సెలవు ఇవ్వాలని జనసేన పార్టీ తరుపున కోరారు. జనసేన పార్టీ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన జిల్లా సంయుక్త కార్యదర్శి, చంద్రగిరి నియోజకవర్గ నాయకురాలు బీగాల అరుణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ సానుకూలంగా స్పందించిన చిత్తూరు జిల్లా సబ్ కలెక్టర్ జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ విషయం గురించి చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రాయల్, బాలు రాయల్, చరణ్ రాయల్, జనార్ధన్ పాల్గొన్నారు.

## పేద మహిళకు నిత్యావసర సరుకుల పంపిణీ



**బాపట్ల, (జనస్వరం) :** పట్టణంలోని చింతవారి పాలెం గ్రామంలో జోగి సుబ్బారావు ఆకస్మికంగా మరణించారు. వారి భార్య విజయ ఇందిరమ్మ ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకొని జనసేన పార్టీ బాపట్ల నియోజవర్గం ఆధ్వర్యంలో అరమళ్ళ సుజిత్ సహకారంతో వారికీ నిత్యావసర వస్తువులు, బియ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొట్రా మణికంఠ, ఇమ్మిడిశెట్టి మురళి కృష్ణ, చేగుడి రత్నం, చేగుడి బాబు రావు, నక్క సుందర రావు, నక్క భాగ్యరాజు, ఏసోబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, ప్రభుత్వం పట్టించుకోవాలని వినతి



**తూర్పుగోదావరి, (జనస్వరం) :** ప్రమాదం అంచున లక్షలాది విద్యార్థులు, కరోనా మహమ్మారి మళ్లీ విజృంభవిస్తున్న వేళ వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం మొండి వైఖరితో పిల్లలకి తరగతులు నిర్వహించడంపై జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ వీరమహిళా విభాగం తరుపున వీరమహిళలు వారి గళాన్ని బలంగా వినిపించారు. ఏపీ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి  కాకినాడ సిటీలో జనసేన వైసీపీ ప్రభుత్వ మొండి వైఖరిని నిరసన వ్యక్తం చేసారు. కరోనా ఉధృతి దృశ్యా ఏపీలో ఇంకా పిల్లలకి వ్యాక్సినేషన్ పూర్తి కాకపోవడం, వారి ఆరోగ్య క్షేమం కోసం ప్రస్తుతం తరగతులు వాయిదా వేయాలని, కరోనా టెస్టులు చెయ్యకుండా, స్కూళ్లలో కనీసం జాగ్రత్తలు పాటించకుండా, శానిటైజర్, మాస్కులు కూడా ఇవ్వలేని ప్రభుత్వం పిల్లలు కరోనా బారిన పడితే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వారి ప్రాణాలకు ఎంత ముప్పు వాటిల్లుతుంది, తల్లిదండ్రులు భయాందోళనలతో పిల్లలని బడికిపంపిస్తున్నారు. ఈ కరోనా వేవ్ తగ్గుముఖం పట్టేవరకు ఏపీలో తరగతులు వాయిదా వేయాలని వైసీపీ ప్రభుత్వంపై ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొని నిరసన తెలిపారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు ఓటే వజ్రాయుధం

### జనసేన నాయకులు సత్య ప్రసాద్ దేశినీడి



**పిఠాపురం, (జనస్వరం) :** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. ఐదేళ్లకు ఒకసారి పాలకులను ప్రజలే స్వయంగా ఎన్ను కుంటారు. అందుకే దేశంలో ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. తన ఓటు హక్కుతో నచ్చినవారిని అందలం ఎక్కించగలరు. నచ్చకపోతే పదవిలో నుంచి దింపేయగలరు. ఎంతో విలువైన ఈ ఓటు ప్రజా స్వామ్యంలో వజ్రాయుధం వంటింది. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు అనే బ్రహ్మాస్త్రంతో శాసించగలిగే హక్కును మనరాజ్యాంగం కల్పించింది. ప్రభుత్వాలను మార్చే సత్తా ఒక్క ఓటుకే ఉంది. ఎన్నికల్లో ఓటు ఒక ఆయుధంగా పని చేస్తుంది. ఓటుకు ప్రభుత్వాలను మార్చే శక్తి ఉంది. అతిపెద్దప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. తన ఓటు హక్కుతో శాసించగల శక్తి ఉంది. పార్లమెంట్, అసెంబ్లీలకు ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ఎంతో విలు వైన ఓటు హక్కు ఓ వజ్రాయుధం. ప్రతి ఒక్కరు ఓటు అనే పాశుపతాస్త్రంతో శాసించగలిగే హక్కును రాజ్యాంగం కల్పించింది కానీ ఇటీవల దిగజారిన విలువలు ఓటుకు రేటు కల్పించాయన్న ఆవేదన వ్యక్తమవుతోంది. రాజకీయనాయకులు తమ రాజకీయ స్వలాభం కోసం ఓటరుకు తాయిలాలు ఎరవేస్తూ, డబ్బులు కుమ్మరించి ప్రజా స్వామ్యానికి తూట్లుపొడుస్తున్నారు. కులం మతం వర్గం భాషల కతీతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. సమసమాజ స్థాపనకై మన హక్కుల సంరక్షణకై ఓటు వేద్దాం మన కర్తవ్యం నెరవేరుద్దాం. పాకెట్ సారాకు, కానుకలకు ఆశ పడకుండా నూరేళ్ళ జీవితానికి, మన భావితరాల వారి అభివృద్ధికై ఓటు వేయండి. భారతప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయండి. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఒక ఆయుధం దానిని సక్రమంగా ఉపయోగిద్దాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం. ప్రజలందరికీ జాతీయ ఓటరు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా ఆరోగ్యంపై అధికారులు దృష్టి సారించాలి

### ఎమ్మిగనూరు జనసేన నాయకులు



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి కాసా రవి ప్రకాష్‌లు మాట్లాడుతూ కొన్ని రోజులుగా ఎమ్మి గనూరు పట్టణంలో ప్రజలు నీళ్ల కలుషితంతో జ్వరం, దగ్గు లాంటి రోగాలతో బాధ పడుతున్నారని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మున్సి పల్ కమిషనర్ స్పందించి ఈ సమస్యకు గల కారణం అధికారులు అన్వేషించాలని, అదేవిధంగా ఎమ్మిగనూరు పట్టణంలో ఫీవర్ సర్వే నిర్వహించి దగ్గు, జలుబుతో బాధపడుతున్న ప్రజలకు పరీక్షలు చేసి మందులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వినయ్, వెంకటేష్, షబీర్, ఉరుకుందు తదిత రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా..?

- విద్యాసంస్థలను తాత్కాలికంగా మూసివేయాలి.
- పిల్లల్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా?
- స్పందించకపోతే, విద్యాసంస్థలను మూసేభాధ్యత జనసేన తీసుకుంటుంది.
- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి



**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం జిల్లాలో విద్యాసంస్థలను తాత్కాలికంగా మూసి వేసి, కరోనా బారినుంచి విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, అధ్యాపకులను కాపాడాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్ పాలవలస యశస్వి సోమవారం జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారికి, జిల్లా విద్యాధికారి అడిషనల్ డైరెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ దేశంలోనే కాకుండా రాష్ట్రంలో కూడా వేల సంఖ్యలో జనం కరోనా బారిన పడుతున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సింది పోయి, మూర్ఖంగా ప్రవర్తిస్తుందని, సాధారణంగా పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి తక్కువ ఉంటుందని, కనీసం పాఠశాలల్లో కరోనా నియమాలను పాటించట్లేదని, ఈ సమయంలో బడులు నిర్వహించడం పట్ల జనసేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. విద్యాసంస్థలను కొద్దిరోజులు మూసివేయాలనే ప్రతిపాదనకు విద్యా శాఖ మంత్రి సురేష్ మాట్లాడుతున్న తీరు చూస్తుంటే విద్యార్థుల ఆరోగ్యంపై ఎంత నిర్లక్యంగా వ్యవహరిస్తున్నారో అర్ధం అవుతుందని దుయ్యబట్టారు. నేటి బాలలే రేపటి పౌరులని వైసీపీ నాయకులు సమావేశాల్లో మాట్లాడటమే తప్ప వారి ఆరోగ్యం కోసం పట్టించుకోవడం లేదని, బహుశా వారికి ఓటు హక్కు లేదని నిర్లక్ష్యం చేస్తోందన్నారు. అందుకనే కరోనా అదుపులోకి వచ్చే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలను తాత్కాలికంగా మూసివేసి కరోనా నుంచి విద్యార్థులను కాపాడాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. లేనిపక్షంలో పాఠశాలలు మూసే బాధ్యతలు జనసేన పార్టీ తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), ఎర్నాగుల చక్రవర్తి, రాగోలు సాయి కిరణ్ పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**యస్ కే యూ, (జనస్వరం) :** స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా యస్ కే యు భగత్ సింగ్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విద్యార్థి విభాగం నాయకులు హెన్రీ పాల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన పోరాటం, త్యాగం, ఆయన ధైర్యం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి. భారత స్వతంత్ర సమర యోధుడు, అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. స్వాతంత్ర సమర యోధులు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడిన మాటలు గుర్తు చేస్తూ "నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని తెస్తాను" అని వారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పిస్తూ వారికి దేశం పట్ల ఉన్న భక్తి, మనందరికీ ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో యస్కే యూనివర్సిటీ భగత్ సింగ్ విద్యార్థి విభాగం నాయకులు లోకేష్, మధు వంశీ, దివాకర్, రాజు, విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.



## మంగళగిరి జనసేనపార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మంగళగిరి, (జనస్వరం) :** 73వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం మంగళగిరిలో జండా వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస యాదవ్, పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు, విజయవాడ పట్టణ అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, రాష్ట్ర కార్యదర్శులు బేతపూడి విజయశేఖర్, సయ్యద్ కమల్ మరియు గుంటూరు జిల్లా నాయకులు దాసరి శివ నాగేంద్రం, నక్కల వంశీ, కట్టెపోగు నవీన్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ఆదుకోవడంలో వైసీపీ విఫలం

### జనసేన నాయకులు నలిశెట్టి శ్రీధర్

**ఆత్మకూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో రైతాంగం యూరియా, డిఏపీ అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. రెండు సంవత్సరాలుగా వచ్చిన తుఫానులు, వరదల కారణంగా నియోజకవర్గంలోని రైతాంగం పూర్తిగా నష్టపోయిందని, వారిని ఆదుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల నుంచి వచ్చిన వరదల కారణంగా దెబ్బతిన్న సంగం మండలం కోలగట్ల గ్రామానికి చెందిన ఆక్వా రైతు పెంచల రెడ్డి, ఆక్వా పంట వరదలకు కొట్టుకుపోయి అప్పులపాలైన కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా, పెన్నా పరివాహక ప్రాంతంలో ఎందరో అన్నదాతలు సర్వస్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇలా మరో అన్నదాత తన ఉసురు తీసుకోక ముందే, వెంటనే ప్రభుత్వం స్పందించి, వరదల కారణంగా దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. వరుసగా రెండు సంవత్సరాలు వరదల కారణంగా పంట నష్టపోయినప్పటికీ, తిరిగి రైతులు వ్యవసాయ పనులను మొదలు పెట్టారు. చెరువుల్లో నీరు పుష్కలంగా ఉన్న నేటి పరిస్థితుల్లో, సకాలంలో రైతులకు ఎరువులను అందించడంలో, ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రధానంగా సిండికేట్ ఫార్మర్స్ కోపరేటివ్ సొసైటీ, ప్రైవేట్ డీలర్ల ద్వారా రైతులకు ఎరువులు సరఫరా జరుగుతూ ఉండేది. ప్రస్తుత ప్రభుత్వ విధానాల కారణంగా ఎరువులు అందక రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. డీలర్లకు ఎరువుల కేటాయింపుల విషయంలో దేశవ్యాప్తంగా ఒక విధానం ఉండగా మన రాష్ట్రంలో దీనికి భిన్నంగా ఉంది. రైతు



భరోసా కేంద్రాల్లో ఎరువులు అమ్మడం కోసం ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రధాన సరఫరాదారులయిన సిండికేట్ ఫార్మర్స్ కోపరేటివ్ సొసైటీ, ప్రైవేట్ డీలర్లకు కంపెనీల నుంచి ఇండెంట్ ప్రకారం ఎరువులు రాకుండా ఈ ప్రభుత్వం అడ్డుపడుతుంది. ఫార్మర్స్ కోపరేటివ్ సొసైటీలకు మరియు డీలర్లకు వ్యవసాయ శాఖ అనుమతితోనే కంపెనీలు, ఎరువులు సప్లై చేయాలన్న ప్రస్తుత ప్రభుత్వ విధానం వల్ల ఎరువుల కేటాయింపుల్లో, అధికారులు కోత విధిస్తున్నారు. ఎరువుల్లో అధికభాగం ఆర్బీకె లకే మళ్లిస్తున్నారు. కానీ ఆర్బీకే లలో అన్ని రకాల ఎరువుల లభ్యత లేకపోగా, సేంద్రియ ఎరువులు కొనుగోలు చేస్తేనే డీఏపీ, యూరియా, ఫోటాష్ లాంటి ఎరువులు ఇస్తామం టున్నారని రైతులు వాపోతు న్నారు. దీనికితోడు గత సంవ త్సరంతో పోలిస్తే ఎరువుల ధరలలో 30 నుండి 40 శాతం పెరుగుదల ఉంది. అసలే రెండు సంవత్సరాలుగా అకాల వర్షాలు, వరదలు, తుఫాను కారణంగా దెబ్బ తిన్న రైతాంగానికి ఈ పెరుగుదల గోరు చుట్టు మీద రోకలి పోటుగా తయారయింది. ఇప్పటి కైనా ప్రభు త్వం రైతన్నలు పడుతున్న ఇబ్బందులను గమనించి సకాలంలో రైతులకు ఎరువులు అందేలా, సరఫరాను, సరళతరం చేయాలని, ఎరువుల కొనుగో లుపై రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది.

# రాజంపేటను జిల్లాగా ప్రకటించాలి

### చిట్వేల్ జనసేన నాయకులు మాదాసు నరసింహ



**రాజంపేట (జనస్వరం) :** త్వరలో ఏపీలో 26 జిల్లాలుగా ప్రకటిస్తున్నట్టు ప్రభుత్వం తెలియజేసిన విషయం తెలిసిందే. అయితే రాజంపేటను కొత్త జిల్లాగా ప్రకటించాలని జనసేన నాయకులు మాదాసు నర సింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లా డుతూ అన్నమయ్య జన్మించిన, నడయాడిన తాళ్ళ పాక నుండి తిరు మల పాదయాత్రను రాజంపేట, కోడూరు, కుక్కల దొడ్డి ప్రాంతం మీదుగా వెళ్ళారా? లేక అన్నమయ్య నడయా డిన ప్రాంతానికి 55 కిలో మీటర్ల దూరంలో ఉన్న రాయచోటి మీదుగా వెళ్ళారా? అని ప్రభు త్వాన్ని ప్రశ్నించారు. ఇంకా మరెన్నో అర్హతలు, విశిష్టతలు, సదుపాయాలు కలిగి ఉన్న రాజం పేట కాదని, రాయచోటిని జిల్లాగా ప్రకటిస్తూ అన్నమయ్య జిల్లాగా నామకరణం చేయడం అన్యాయమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డి, ప్రస్తుత సీఎం ప్రతి పార్ల మెంటు జిల్లాగా ప్రకటి స్తానని మాట ఇచ్చాడు. ఇప్పుడు జగన్ రెడ్డి మాట తప్పుతున్నారన్నారు. రాజంపేట అన్ని విధాలుగా భౌగోళికంగా రోడ్ లైన్, విమా నాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, అన్ని సౌకర్యాలు కలిగినటువంటి రాజంపేటను విస్మ రించి అన్న మయ్య నామం పెట్టుకొని మనకు రాజంపేట ప్రజలకు పంగనామాలు పెట్టాలని చూస్తున్నారు. కావాలంటే 36 జిల్లాలు చేసుకోండి శ్రీకాంత్ రెడ్డి రాజంపేట ప్రజల మధ్య రాయ చోటి మధ్య వైరం వచ్చే పరిస్థితి తీసుకురా వద్దన్నారు. రాజంపేట ప్రజలు ఉద్యమాన్ని తారా స్థాయికి తీసుకెళ్ళి రాజంపేట అన్నమయ్య జిల్లాగా ప్రకటించే వరకు అన్ని పార్టీల వారు పోరాడాలని మాదాసు నరసింహ అన్నారు.

## కిన్నెర మొగులయ్యకి కేంద్ర పురస్కారం



అమరావతి, (జనస్వరం) : కొన్ని నెలల క్రితం కొంతమంది కి మాత్రమే తెలిసిన పేరు నేడు దేశమంతా మారుమోగుతుంది. ప్రముఖ కళాకారుడు కిన్నెర మొగులయ్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించింది. కొంత కాలం నుండి తెలుగు ప్రజల ఆదరాభిమానాలు పొందు తున్న మొగులయ్యను ప్రజలకు పరిచయం చేసింది పవన్ కళ్యాణ్. పరిచయం చేయడమే కాకుండా ఆయన ఆర్థిక పరిస్థితి బాలేదని తెలుసుకున్న జనసేనాని ఆర్థిక సహాయం సైతం అందించారు. 'పవన్ కళ్యాణ్ లెర్ని ంగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్' ద్వారా రూ.2 లక్షలు సహాయం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అమ్రాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతానికి చెందిన మొగులయ్య 12 మెట్ల కిన్నెరపై స్వరాలు పలికిస్తూ గానం చేసే అరుదైన కళాకారుడు. కళాకారులను ఎల్లప్పుడూ ఆదుకునే పవన్‌కళ్యాణ్ మొగులయ్యకు ఆర్థిక సాయం చేయడమే కాకుండా భీమ్లా నాయక్ సినిమా నుండి విడుదలైన టైటిల్ సాంగ్ పాడే అవకాశం కల్పించారు. ఇప్పటికే ఈ పాటతో మొగులయ్యకి అనేక ప్రశంసలు లభించాయి. మొగులయ్యకి పవన్ కళ్యాణ్ ఆర్థిక సాయం అందించిన విషయం తెలుసుకున్న తెలంగాణ గవర్నర్ తమిలిశై సౌందరరాజన్, పవన్ కళ్యాణ్ ని ప్రశంసించారు. ఈ సహాయం మరింత మందికి స్ఫూర్తినిస్తుందని కొనియాడారు.

### దేశమంతటా ఉన్న నిబంధన

## ఈ ప్రభుత్వానికి వర్తించదా..?



**అరకు, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తీరు ఆంధ్ర ప్రజానీకానికి అర్థం కాక ఏక్షణం ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితిలో ప్రజలు భయాందోళనకి గురవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏమి జరుగుతుంది? తప్పుడు హామిలిచ్చి మోసం చేయడం ఆ తప్పును జనాల్లోకి తీసుకెళ్తే కొత్త ప్రకటనలు కొత్త హామీలు కొత్త పథకాలు పెట్టి ప్రజలను పక్క దారి పట్టించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరితేరి పోయింది దేశం అంతటా కొత్త జిల్లాల ఏర్పాటు నిషేధం ఉంది. మరి రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు ప్రకటన దేని కోసం ప్రభుత్వం సమాధా నం చెప్పాలి. ఇదేమైనా విప త్తు సమయమా ఒక్క రోజులోనే ఆన్ లైన్‌లో కొత్త జిల్లాల ఏర్పాటుపై పనులు పూర్తి చేశా రు. తక్కువ సమయంలో జిల్లా కలెక్టర్లతో సమావేశం పెట్టి ఆన్లైన్ లోనే కొత్త జిల్లాల ప్రక్రియ హడావుడిగా ఆమోదం తెలపడం వెనుక అంత ర్యం ఏమిటి? ఇదేమైనా విపత్తు సమయమా లేదా ఉద్యోగుల సమస్య కంటే ముఖ్యమైంది! ఉద్యోగుల ఉద్యమం వేళా ఈ ఎత్తుగాధ అందు కోసమేనా. కేంద్ర ప్రభుత్వం ఆమోదం లేకుండా కొత్త జిల్లాల ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వానికి సాధ్యమేనా అని జనసేనపార్టీ అరకు పార్ల మెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు ప్రభుత్వం తీరుపై తీవ్రం గా మండిపడ్డారు.

## గుంతకల్లు నియోజకవర్గ జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం



**గుంతకల్లు, (జనస్వరం) :** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలం జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో గుత్తి మండల అధ్యక్షుడు పోతురాజు చిన్న వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల కమిటీ ఏర్పాటు, జనసేన పార్టీ బలోపేతం గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నిస్వార్థంగా కష్టపడే నిస్వార్థ జనసైనికులకు పార్టీ కార్యవర్గ కమిటీలో పెద్దపీట వేస్తామన్నారు. రాబోయే రోజుల్లో కమిటీ సభ్యులందరూ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి ఆ సమస్యల పరిష్కారం దిశగా ప్రజాక్షేత్రంలో జనసైనికులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తూ ప్రజలకు మరింత దగ్గరవుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించడానికి అహర్నిశలు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పాటిల్ సురేష్, బోయ గడ్డ బ్రహ్మయ్య, బండి శేఖర్, కరిడికొండ రామచంద్ర, చాంద్, ఖాదర్ వలీ, హేమంత్, కార్తీక్, ఆసిఫ్, రాజు, భరత్, ఓబులేసు, గంగాధర్, నాగేష్, సూరి, రామాంజనేయులు, విక్రమ్, రుబా, నాగేంద్రలతోపాటు పలువురు నాయకులు, జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

## జెన్ కో ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపేయాలి

### జేపీసీకి మద్దతు ప్రకటించిన నెల్లూరు జనసేన నాయకులు

**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లాలో 20వేల కోట్ల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన జెన్ కో ప్లాంట్‌ను ప్రైవేటు పరం చేస్తూ వైసిపి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జేపీసీ చేస్తున్న నిరసనలకు మద్దతు తెలపాలని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డికి ఇచ్చిన వినతి పత్రం స్వీకరిస్తూ.. వారి సమస్యను అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి, పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి, జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌కి తెలియపరచి సంఘీభావం తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజాధన దుర్వినియోగానికి పార్టీ వ్యతిరేకమని అధ్యక్షుల వారి దృష్టికి తీసుకువచ్చి తదుపరి కార్యాచరణ తెలియపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిషోర్ గునుకుల, సుజయ్ బాబు, కొట్టే వెంకటేశ్వర్లు, తీగల చంద్రశేఖర్, సుధీర్ బాధిపూడి, మున్వర్ బాషా, సూరయపాలెం పవన్, హరిరెడ్డి, తదితర నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.



### జనసేన సర్పంచ్ గంటా విజేతకు పశ్చిమ గోదావరి జిల్లా

## మొదటిస్థానం అవార్డు ప్రదానం



**పశ్చిమ గోదావరి (జనస్వరం) :** 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఏలూరులో ఘనంగా జరిగాయి. మొట్టమొదటిసారి ప్రవేశపెట్టిన గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ విభాగంలో అత్తిలి -1 సచివాలయం జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ 'గంటా విజేత'కి, సచివాలయ సిబ్బందికి పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంటా విజేత మాట్లాడుతూ తనను జిల్లా ఉత్తమ స్థానంలో నిలిచేందుకు కృషి చేసిన జనసేన నాయకులకు, వీరమహిళలకు, సచివాలయ సిబ్బంది, సచివాలయ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జనసేనాని పవన్ కళ్యాణ్ సామాన్యులను సైతం రాజకీయాల్లోకి తీసుకొచ్చి ప్రజాసేవ చేయాలనే తపన కలిగించారు. ఆ స్ఫూర్తితోనే ఈరోజు నేను ఒక గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లాకే ఆదర్శం అయ్యాను. రానున్న రోజుల్లో మా సచివాలయంలో మరింత బాధ్యతాయుతంగా పని చేసి రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తామన్నారు. సామాన్యులకు సైతం రాజకీయ పదవుల ద్వారా సేవాభావం చేయడం ఒక జనసేనపార్టీకే సాధ్యమన్నారు.

## అనంతపురం జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షునికి కృతజ్ఞతలు



**అనంతపురం, (జనస్వరం) :** ఎస్ఎస్‌బీఎన్ కాలేజ్ ప్రైవేటీకరణ కాకుండా ఎయిడెడ్ కాలేజీగా నేడు జీఓ రావడానికి ప్రధాన కారకులైన మా శ్రేయోభిలాషి జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామ్ రెడ్డి అన్నకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఎస్ఎస్‌బీఎన్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తున్నా మని ప్రభుత్వం ప్రకటించిన నాటి నుండి.. నేడు ఎయిడెడ్ కాలేజీగా జీఓ వచ్చేవరకూ ఉద్యమం పక్కదారి పట్టకుండా మా కాలేజీ విద్యార్థులకు ప్రత్యక్షంగా పరోక్షంగా సూచనలు, సహాయ సహకారం అన్ని విధాలుగా అందించి, పోలీసు వారు అక్రమంగా క్రిమినల్ కేసులు పెట్టినా బెదరకుండా, మా సమస్య పరిష్కారమే ధ్యేయంగా మాకు అండదండగా నిలిచిన జనసేన పార్టీకి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి, అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డికి, ఈశ్వరయ్యకి, జనసేన నాయకులు చరణ్ తేజకి, శ్రీనివాసులుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బీఎన్ కళాశాల విద్యార్థి నాయకులు ఎస్.అశోక్ కుమార్, ఏ.సందీప్ రెడ్డి, ఏ.అజయ్ కుమార్, టీ.నవీన్ కుమార్, వై.వంశీ, అబ్దుల్ రెహమాన్, గౌతం తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర మండలంలో పార్టీలోకి చేరికలు



మడకశిర, (జనస్వరం) : మండలంలోని మాణూరు పంచాయితీ నుండి 30 మంది యువకులు జనసేనలోకి టీ.శివాజీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి జనసేన పార్టీలోకి యువకులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, భావజాలాలు రేపటి తరం భవిష్యత్తు కోసం నాంది పలకాలని, యువకులే రాజకీయంలో గట్టి పునాది అని చెప్పడంతో ఆయన మాటలకు ప్రభావితమై జనసేన పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## బాలాజీ జిల్లాను స్థానికులు వ్యతిరేకం

### తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్



**తిరుపతి, (జనస్వరం) :** తిరుపతి అనే పేరు ఒక చరిత్ర. 'తిరుమల తిరుపతి' అనే కవలలు లాంటి కమలమైన పేరును, బాలాజీ జిల్లాగా మార్చడం చాలా బాధాకరం. నార్త్ సైడ్ వారు బాలాజీ అంటారు. మన వైపు వారు మాత్రం వెంకటేశ్వర స్వామి అని మాత్రమే అంటారని అందరికీ తెలిసిన విషయమే. అయితే దీని వెనుక ఏదో స్వలాభం ఆశించే పేరు మారుస్తున్నారని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని కిరణ్ రాయల్ అన్నారు. దీనిపై జనసేన పార్టీ కూడా తిరుపతినే జిల్లాగా కొనసాగించాలని ఎట్టి పరిస్థితుల్లో తిరుపతి పేరును మార్చి తిరుపతికి ఉన్న చరిత్ర మార్చవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు కిరణ్ రాయల్ పేర్కొన్నారు.

## అన్నమయ్య జిల్లాగా రాజంపేటను ప్రకటించాలి

### జనసేన నాయకులు చెంగారి శివ ప్రసాద్



**రాజంపేట, (జనస్వరం) :** కడప జిల్లా విభజనలో భాగంగా అన్నమయ్య జిల్లాగా రాజంపేటను ప్రకటించాలని జనసేన నాయకులు చెంగారి శివ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో పార్లమెంట్ కేంద్రంగా రాజంపేట ఉంది. అలాగే సబ్ కలెక్టర్ ఆఫీస్, మరి ముఖ్యంగా రాయచోటి తాగు నీటి కొరత తీవ్రంగా ఉన్నది. రాయచోటితో పోల్చుకుంటే రాజంపేటలో నీటి సౌలభ్యతతో అన్ని వసతులు ఉన్నాయన్నారు. రాజంపేట జిల్లా సాధనలో విఫలమైన ఎమ్మెల్యే, జడ్పీటీసీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ రాజీనామా చేయాలని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రాజు కోలాట హరి, లతీఫ్, కత్తి సుబ్బారాయుడు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం చేసిన క్రియాశీలక సభ్యత్వాలను మండల కేంద్రమైన గోనెగండ్లలో బుధవారం రాష్ట్ర మహిళ సాధికారిక చైర్మన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కుల మతాలకు అతీతంగా నిరంతరం శ్రమించే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తమ కార్యకర్తల సంక్షేమం కోసం దేశంలో ఏ పార్టీ సాహసించని విధంగా కార్యకర్తల కోసం క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయించి, ప్రమాదం సంభవించి మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు తక్షణమే రూ.5 లక్షల భీమా పరిహారం అందించేలా కృషిచేస్తున్నారని, కార్యకర్తల కోసం ఆలోచించే ఏకైక పార్టీ జనసేనపార్టీ అని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకులు అరుదుగా ఉండే రోజుల్లో ఎక్కడ ప్రజా సమస్యలు ఉత్పన్నమైతే అక్కడ పవన్ కళ్యాణ్ వస్తేనే పరిష్కారం లభిస్తుందనే గొప్ప ఆలోచన ప్రజల్లో వుందని జనసేన యువకెరటలు అధినేత స్ఫూర్తిని ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లో తీసుకెళ్లి రాబోయే రోజుల్లో జనసేన సత్తా చాటేల ప్రతి క్రియాశీలక కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గానిగ బాషా, ఖాసీం సాహెబ్, రామంజి నేయులు, షఫీ, మాబాష, రవి కుమార్, అక్బర్, మునిస్వామి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# నాగబాబు దృష్టికి నెల్లూరు ప్రధాన సమస్యలు



**హైదరాబాద్, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఉయ్యాల ప్రవీణ్,అళహరి సుధాకర్ లతో కలిసి ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, మెగా బ్రదర్ కొణిదల నాగబాబు అన్నని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, ఆత్మకూరు నియోజకవర్గ ప్రధాన సమస్యల గురించి, ప్రజల తరఫున జనసేన పార్టీ చేస్తున్న పోరాటాల గురించి నాగబాబుకి తెలియజేశారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రధాన సమస్యలైన చుక్కల భూమి సమస్య, సమగ్ర సోమశిల, నడికుడి శ్రీకాళహస్తి రైల్వే మార్గానికి సంబంధించి భూసేకరణలో ప్రభుత్వ యంత్రాంగం అంతులేని నిర్లక్ష్యం, నియోజకవర్గ రైతాంగానికి ఎంతో మేలు చేకూర్చే ఆనం సంజీవరెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో జరుగుతున్న అంతులేని జాప్యం, వరదల కారణంగా దెబ్బ తిన్న సోమశిల జలాశయం మరమ్మతులు విషయంలో ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి గురించి వివరించారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిగా ధ్వంసమైన రోడ్ల పరిస్థితి, మెట్ట ప్రాంతమైన ఆత్మకూర్ నియోజకవర్గానికి ఎంతో మేలు చేకూర్చే పరిశ్రమను, కడప జిల్లాకు తరలించిన విషయంలో ప్రజల పక్షాన జనసేన పార్టీ నిలబడి చేసిన పోరాటాలు, ఈ సమస్యల అన్నిటిపై ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిపిన ఆమరణ నిరాహార దీక్ష మొదలగు అన్ని ప్రజా సమస్యలపై జనసేన పార్టీ చేసిన పోరాటాల గురించి తెలియజేశారు.

## రంగా, సంజీవయ్య పేర్లు తప్పక పెట్టాలి

### జనసేన నాయకులు సమ్మెట రాజా నాయుడు

**విజయవాడ, (జనస్వరం) :** కృష్ణా జిల్లాను రెండుగ చీలిస్తే ఒక దానికి వంగవీటి రంగా జిల్లాగా, అలానే కర్నూల్ జిల్లాకి మాజీ సీఎం దామోదరం సంజీవయ్య పేర్లు పెట్టాలని జనసేన పార్టీ యువ నాయకుడు, కాపు సంక్షేమ సేన పశ్చిమ నియోజకవర్గ యువత అధ్యక్షుడు సమ్మెట రాజా నాయుడు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక స్వాతి థియేటర్ కూడలిలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్చేందుకు మంత్రి వర్గం కూడా ఆమోదం తెలిపటినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో కృష్ణ జిల్లాను రెండుగా చేసేలా అయితే ఒక దానికి బడుగు, బలహీన వర్గాలకు కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసి వారికి అండగా నిలిచిన వంగవీటి మోహన రంగా పేరును ఒకదానికి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలానే కర్నూల్ జిల్లాకు దళితుడు, మాజీ సీఎం దామోదరం సంజీవయ్య పేరును పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామానాయుడు, రాము నాయుడు, చందు, చలేశ్వర్, కిషోర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను పక్కదారి పట్టించేందుకే ఈ నాటకాలు

### జనసేన నాయకులు గంధం శెట్టి దినకర్



**రైల్వేకోడూరు, (జనస్వరం) :** రాష్ట్ర సమస్యలను పక్కదారి పట్టించేందుకు అధికార విపక్షాలు కేసినో సమస్యను ఎక్కువగా ప్రచారం చేస్తున్నాయని జనసేన పార్టీ రైల్వేకోడూరు నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు విమర్శించారు. ముఖ్యంగా ప్రస్తుతం రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలను కరోనా జాగ్రత్తలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీలు దూషణ భూషణాలతో ఒకరినొకరు సత్కరించుకొంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రధాన సమస్యలైన అభివృద్ధి సంక్షేమ పథకాలు వీటన్నిటిని విస్మరించి కేసులు, తిట్టుకోవడం ఎక్కువైపోయింది అని ఇవన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలుసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజల సమస్యలను సామరస్యంగా పరిష్కరించి ప్రభుత్వాన్ని సజావుగా నడిపే జనసేన పార్టీకి ప్రజలు పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, రెడ్డి మనీ, కిషోర్, యశ్వంత్, చెంగల్రాయుడు ఆచారి, కొండేటి భాస్కర్, అల్లం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని కదిరిలోనే కొనసాగించాలి : కదిరి జనసేనపార్టీ ఇంఛార్జ్ భైరవ ప్రసాద్



**కదిరి, (జనస్వరం) :** అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గములో మండల వ్యవస్థ ఏర్పాటు కాకముందు దక్షిణ భారతదేశంలోని అతి పెద్ద తాలూకా కేంద్రంగా కదిరి ఉండేది. తర్వాత మండల వ్యవస్థ రావడం దానిని 10 మండలాలుగా విభజించారు. ఆ తర్వాత కదిరి కేంద్రంగా కదిరి, పుట్టపర్తి రెండు నియోజకవర్గాలకు సంబంధించి 12 మండలాలను కలుపుతూ కదిరి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఇప్పుడు జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా, పరిపాలన సౌలభ్యం పేరుతో పుట్టపర్తి కేంద్రంగా సత్యసాయి జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దానిని జనసేనపార్టీ స్వాగతిస్తుంది, కానీ అందులో భాగంగా కదిరి రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని తీసేసి పుట్టపర్తి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందని గెజిట్‌లో ప్రకటించారు. ఎన్నో సంవత్సరాల పోరాటాల ఫలితంగా కదిరి రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. దాన్ని పరిపాలనా సౌలభ్యం పేరుతో రెవెన్యూ డివిజన్ కార్యాలయంని మార్చడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. దీన్ని కదిరి జనసేన పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నా మని భైరవ ప్రసాద్ అన్నారు. పరిపాలన సౌలభ్యం అని చెప్పి రెవిన్యూ డివిజన్ కార్యాలయాన్ని మార్చడం ఇక్కడి ప్రజలను పుట్టపర్తి పొమ్మనడం ఏ విధంగా పరిపాలన సౌలభ్యమో ప్రభుత్వాధినేతలు, ప్రజా ప్రతినిధులు తెలియజేయాలని కదిరి జనసేన పార్టీ ఇంఛార్జ్ భైరవ ప్రసాద్ తెలియజేశారు. భౌగోళికంగా, చారిత్రక ప్రాధాన్యం రీత్యా పూర్వపు తాలూకాలోని ప్రాంతాలను కలిపి, కదిరి రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని కొనసాగించాలని, అలా కానీ పక్షంలో దాని కొరకు అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమం చేయాల్సి వస్తుందని తెలియజేశారు.

# దర్శి నియోజకవర్గానికి, చారిత్రక దొనకొండ మండలానికి న్యాయం చేయండి

- దొనకొండ కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలి
- ఈ ప్రత్యేక జిల్లాకు కనిగిరి నియోజకవర్గానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ దర్శి చెంచయ్యపేరు పెట్టాలి.
- వెలిగొండ ప్రాజెక్టు ద్వారా దొనకొండ, కురిచేడు మండలాలకు లబ్ధి చేకూర్చాలి.
- వెలిగొండ ప్రాజెక్ట్ కెనాల్ కు గిద్దలూరు నియోజకవర్గం, కంభం ప్రాంతానికి చెందిన స్వర్గీయ కేవీ సుబ్బారెడ్డి పేరు పెట్టాలి
- ప్రస్తుతమున్న మార్కాపురం రెవిన్యూ డివిజన్ తో బాటు, దర్శి రెవిన్యూ డివిజన్ ని ఏర్పాటు చేయాలి.
- జనసేన నాయకులు బొటుకు రమేష్ బాబు డిమాండ్



**దర్శి, (జనస్వరం) :** ప్రకాశం జిల్లాలో దర్శి నియోజకవర్గం అనాదిగా నిర్లక్ష్యానికి గురి అవుతూనే ఉందని, ఎంతో చారిత్రక ప్రసిద్ధి వున్న దొనకొండ మండలం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని, కనుక జిల్లాల పునర్వ్యవస్థీకరణలోనైనా ఈప్రాంతానికి తగిన ప్రాధాన్యత ఇచ్చి, ఈ ప్రాంత ప్రజల మనోభీష్టాన్ని నెరవేర్చవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం మీద ఉందని, కనుక దొనకొండను ప్రత్యేక జిల్లా కేంద్రంగా చేసి ఆ జిల్లాకు కనిగిరి ప్రాంతానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ దర్శి చెంచయ్య గారి పేరు పెట్టాలి అని జనసేన పార్టీ దర్శి నియోజకవర్గ ఇంచార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొటుకు రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినా దర్శి నియోజకవర్గ పరిస్థితిగాని, ఈ ప్రాంత ప్రజల వలస జీవితముగాని మారలేదని, గత ప్రభుత్వాలు ఈ నియోజకవర్గ అభివృద్ధిని ఏనాడూ పట్టించుకోలేదని, నాడు ప్రతిపక్షంలో వున్న నేటి అధికార పార్టీ నాయకులు దొనకొండను రాష్ట్ర రాజధానిగా చేస్తే బాగుంటుందని సూచించారని, నేడు వారు అధికారంలో వున్నప్పుడైనా ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని ఆశించారని, గత ఎన్నికలలో ఈ ప్రాంత ప్రజలు నేటి అధికార పార్టీకి బ్రహ్మ రథం పట్టరాని, అధికారంలోకి వస్తే వారు దొనకొండను రాష్ట్ర రాజధానిగా చేస్తారని భావించారని, కానీ అధికారంలోకి వచ్చిన తరువాత దొనకొండ ప్రస్తావనే రాకపోవడం శోచనీయమన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం క్రొత్త జిల్లాల ఏర్పాటును పరిశీలిస్తున్న తరుణంలోనైనా నాడు తమ పార్టీ నాయకులు సూచించిన దొనకొండను కనీసం జిల్లా కేంద్రంగానైనా చేసి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు. టీడీపీ ప్రభుత్వం తాము అధికారంలో ఉన్నపుడు అమరావతిని రాజధానిగా చేస్తూ, నాడు ప్రతిపక్షం రాష్ట్ర రాజధానిగా సూచించిన దొనకొండను ఇండస్ట్రియల్ కారిడార్గా అభివృద్ధి చేస్తామని వాగ్దానాలు చేశారని, వారి వాగ్దానాలు ప్రగల్భాలుగా మిగిలిపోయాయని, కనీసం నేటి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి, టీడీపీ ప్రభుత్వం చేయలేని పనిని తాము నెరవేర్చి, దొనకొండను జిల్లాకేంద్రంగా అభివృద్ధి చేయాలని రమేష్ బాబు కోరారు. కర్నూలు, నెల్లూరు, గుంటూరు జిల్లాలలోని అన్ని వెనుకపడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో నాడు స్వర్గీయ టంగుటూరు ప్రకాశం పంతులు పేరుతో ప్రకాశం జిల్లానైతే ఏర్పాటు చేశారు కానీ, వాటిని అభివృద్ధి చేయడంలో ఏమాత్రం శ్రద్ధ చూపించలేదని, దీనితో ప్రకాశం జిల్లాలోని అనేక ప్రాంతాలు ముఖ్యంగా పశ్చిమ ప్రాంతాలు గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం, కనిగిరి, దర్శి నియోజకవర్గాలు అభివృద్ధికి నోచుకోలేదని, కనుక వీటి అభివృద్ధి దృష్ట్యా ఒక ప్రత్యేక జిల్లాగా దొనకొండను చేయవలసిన అవసరముందని, దొనకొండలో ప్రభుత్వభూములు ఉన్నాయని, ప్రాచీన కాలంనాటి ఎయిర్పోర్ట్ ఉందని, రైల్వే మార్గం వుందని, ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రం చందవరం ఉందని, మిగతా ప్రాంతాలతో పోలిస్తే అన్నివిధాలా జిల్లా కేంద్రంగా అనువుగా ఉంటుందని, పైగా యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి చుట్టు పక్కల వున్న నియోజకవర్గాలకు దగ్గరగా ఉంటుందని, కనుక ప్రజలు, అన్ని పార్టీల నాయకులు, ప్రభుత్వము ఈ విషయాన్నీ గమనించాలని కోరారు. ఈ నియోజకవర్గాలలోని అన్ని పార్టీల నాయకులు, ప్రజలు ఈ దిశగా ప్రభుత్వాన్ని కోరవలసిన అవసరముందని రమేష్ బాబు అన్నారు. ఈ ప్రత్యేక జిల్లాకి కనిగిరికి చెందిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత దేశంలోనే మొదటి రాజకీయ ఖైదీగా పేరు గాంచినవాడు, గొప్ప సంఘ సంస్కర్త అయిన స్వర్గీయ దర్శి చెంచయ్య పేరు పెట్టవల్సిందిగా రమేష్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన వెలిగొండ ప్రాజెక్టను త్వరితగతిన పూర్తి చేసి దీని ద్వారా ఈ ప్రాంతానికి లబ్ధి చేకూర్చాలని, ఇందుకోసం ఈ ప్రాజెక్ట్ కొరకు అవిరళ కృషి చేసిన మహానుభావుడు గిద్దలూరు నియోజకవర్గ కంభం గ్రామానికి చెందిన స్వర్గీయ శ్రీ కర్నాటి వెంకట సుబ్బారెడ్డి గారి పేరుతో ఒక కాలువ ఏర్పాటు చేయాలని రమేష్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతమున్న మార్కాపురం రెవిన్యూ డివిజన్ తో బాటు, తూర్పు ప్రాంత ప్రజలకు సౌకర్యంగా, పరిపాలన సౌలభ్యంగా వుండే విధంగా మరొక రెవిన్యూ డివిజన్ని దర్శిలో నెలకొల్పాలని రమేష్ బాబు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అనాదిగా అభివృద్ధికి నోచుకోని, దుర్భర వలస జీవితాలతో మగ్గుతున్న ఈప్రాంత ప్రజలకు న్యాయం చెయ్యమని రమేష్ బాబు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ అయిదు నియోజకవర్గాలలోని ప్రజలందరూ ఈ విషయమై పార్టీలకి అతీతంగా ఏకాభిప్రాయంతో ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ రావు ఈ విషయంలో ముందుండి నాయకత్వం వహించి ఈ ప్రతిపాదనను సాఫల్యం చేయవలసిందిగా రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న జనసేన




**తిరుపతి, (జనస్వరం) :** విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి తిరుపతి పట్టణంలో టీఎంఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి జనసేన పార్టీ పీఏసీ సభ్యులు చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్ జనసేన పార్టీ తరుపున రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, జిల్లా కార్యదర్శి దేవర మనోహర్ తో కలిసి విశాఖ ఉక్కు పరిశ్రమకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డా.పసుపులేటి హరి ప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గతంలో విశాఖపట్టణంలో విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు పైన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి కార్మికులకు పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారనీ గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విశాఖ ఉక్కు సాధించుకునే వరకు పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. అలాగే జనసేన నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఎంతోమంది ఆత్మగౌరవం దెబ్బతింటుందని ముందుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కేంద్రానికి వినతిపత్రం ద్వారా అందజేసి, ఒక రోజు దీక్ష చేసి నిరసన వ్యక్తం చేశారు. దీనిపై ఒక భారీ బహిరంగ సభ నిర్వహించి సోషల్ మీడియా మాధ్యమాలలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ప్రజల ద్వారా కేంద్రానికి తెలియజేశారని, జనసేన పార్టీ విశాఖ ఉక్కు పరిశ్రమకు ఎప్పుడు మద్దతుగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులతో పాటు జనసేన పార్టీ తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజా రెడ్డి, జిల్లా నాయకులు హేమ కుమార్, కీర్తన, విజయలక్ష్మి, సుమన్ బాబు, అరుణ, అమృత, మునస్వామి, కిషోర్, యశ్వంత్, రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రకరూర్ మండల ఆత్మీయ సమావేశం



**ఉరవకొండ, (జనస్వరం) :** వజ్రకరూర్ మండలం జనసేన పార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. వజ్రకరూర్ మండల అధ్యక్షుడు కేశవ్ అచ్చనాల అధ్యక్షతన మండల కమిటీ ఏర్పాటు, జనసేన పార్టీ బలోపేతం గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నిస్వార్ధంగా కష్టపడే నిస్వార్ధ జన సైనికులకు పార్టీ కార్యవర్గ కమిటీలో పెద్దపీట వేస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లో కమిటీ సభ్యులందరూ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి ఆ సమస్యల పరిష్కారం దిశగా ప్రజాక్షేత్రంలో జనసైనికులు అందరు కలిసికట్టుగా పోరాటం చేస్తూ ప్రజలకు మరింత దగ్గరవుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించడానికి అహర్నిశలు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గం నాయకులు, మండల కమిటీ సభ్యులతోపాటు పలువురు నాయకులు, నిస్వార్థ జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణదేవరాయల స్ఫూర్తితో పాలన కొనసాగించాలి

### జనసేన రాష్ట్ర మహిళ సాధికారత చైర్మన్ జె. రేఖ



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** శ్రీ కృష్ణదేవరాయలను స్ఫూర్తిగా తీసుకొని పాలన కొనసాగించాలని జనసేన రాష్ట్ర మహిళ సాధికారత చైర్మన్, ఎమ్మిగనూరు అసెంబ్లీ ఇంఛార్జ్ జె.రేఖ అన్నారు. స్థానిక కర్నూలు నగరంలోని కృష్ణ దేవరాయల విగ్రహం వద్ద ఆ మహానుభావునికి జన సేన జిల్లా పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జె.రేఖ మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయల పరిపాలన కాలంలో దక్షిణ భారతదేశ మంతా ఏలాంటి కరువు కాటకాలు లేకుండా సుభిక్షంగా పరిపాలన కొనసాగిందని, అలాంటి పరిపాలన కోసం నేటి రాజకీయ నాయకులు పాలకులు కృషి చేయాలని కోరారు. కృష్ణదేవరాయలను స్ఫూర్తిగా తీసు కొని రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు వ్యవసాయానికి సాగునీటిని అందిం చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు పవన్ కుమార్, పూజల రాంభూపాల్ రెడ్డి, నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోతిన మహేష్ అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**విజయవాడ, (జనస్వరం) :** గణతంత్ర దినోత్సవ వేడుకలను 53వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తమ్మిన గురవమ్మ సత్రం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ జండా వందనం చేసిన అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని, విదేశీ పాలన పూర్తిగా అంతరించి అధికారాన్ని అప్పగించిన గుర్తులే గణతంత్ర దినోత్సవం అన్నారు. ఏపీలో జగన్ పాలనలో రాజ్యాంగ స్ఫూర్తి పూర్తిగా దెబ్బతింటుందన్నారు. ఈ పాలనలో సంస్కృతి సాంప్రదాయాలు సర్వ నాశనం అవుతున్నాయని గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శకటాలు ప్రదర్శించినంత మాత్రాన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్నట్లు కాదని, వాస్తవ కోణంలో గుడివాడలో సంస్కృతి సాంప్రదాయాలు సర్వ నాశనం చేస్తూ క్యాసినోవా సెంటర్లో ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకొని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. రేకపల్లి శ్రీను, తమ్మిన బాబి, మోహన్ రావు, స్టాలిన్, నల్లబెల్లి కనకా రావు, ఉమామహేశ్వరరావు సోమశేఖర్, మదన్ కుమార్, శివ, రాము, రమణారెడ్డి, సూకరాజు, మూర్తి, పండు, నరేష్ పాల్గొన్నారు.

## మదనపల్లె నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించాలి

### జనసేన నాయకురాలు దారం అనిత



**మదనపల్లె, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొత్త జిల్లాలలో భాగంగా చిత్తూరు జిల్లాలో మదనపల్లి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించాలని మదనపల్లి జేఏసీ సమావేశం మదనపల్లి బిటి కళాశాలలో రవీంద్ర నాథ్ టాగూర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమానికి జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత జనసేన తరపున పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలియజేశారు.

## కైకలూరులో జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం



**కైకలూరు, (జనస్వరం) :** ముదినేపల్లి మండలంలోని పెద్దగొన్నూరు గ్రామంలో జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఎదుగుదల, మండలంలో ఉన్న అనేక సమస్యలు గురించి చర్చించి ప్రతి ఒక్క జనసైనికులు, నాయకులు పార్టీ సిద్ధాంతాలు ముందుకు తీసుకువెళ్లాలని జనసేన పార్టీ ముదినేపల్లి మండల అధ్యక్షులు వీరంకి వెంకయ్య సూచించారు. మండల అధ్యక్షులు వీరంకి వెంకయ్య, కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ, మండల నాయకులు గుడి సేవ సురేష్, నియోజకవర్గ, మండల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## మదనపల్లెని జిల్లాగా ప్రకటించాలి

### జేపీసీ ఆధ్వర్యంలో ఎంపీ ఇల్లు ముట్టడి



**మదనపల్లె, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొత్త జిల్లాలలో భాగంగా చిత్తూరు జిల్లాలో మదనపల్లి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించాలని మదనపల్లి జేపీసీ ఆధ్వర్యంలో 3వ రోజు మదనపల్లి ఎంపీ ఇల్లును ముట్టడికి ప్రయత్నం చేయగా 1వ పట్టణ పోలీసులు అడ్డుకున్నారు. దానికి నిరసనగా పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**చింతామణి, (జనస్వరం) :** కర్నాటక చింతామణిలో జనసేన కార్యకర్తలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేరు మీద 500 నూతన సంవత్సర క్యాలండర్లను ఆవిష్కరించారు. తదనంతరం 500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రెడ్డి ఆర్ఆర్ ప్రెసిడెంట్ గిడ్డు, గని, కుమార్, సునీల్, షాబు, ప్రవీణ్, సంతు, శివ, ప్రసన్న, హరి జనసైనికులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు ఎందుకు పెట్టలేదు.?

### జనసేన నాయకులు దోమకొండ అశోక్

**విజయవాడ, (జనస్వరం) :** విజయవాడకి ఎన్టీఆర్ జిల్లా పేరు పెట్టినపుడు.. కడపకి వైఎస్సార్ జిల్లా పేరు పెట్టినపుడు.. కర్నూలుకి దామోదరం సంజీవయ్య(దళిత సీఎం) పేరు ఎందుకు పెట్టలేదు.? అని జనసేన నాయకులు దోమకొండ అశోక్ అన్నారు. కొత్త జిల్లాలపై వైసీపీ ప్రభుత్వం ప్రకటించిన ప్రతిపాదన వెనక్కి తీసుకుని, కర్నూలు జిల్లాకి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దళిత సీఎం దామోదరం సంజీవయ్య పేరు నామకరణం చేయాలి. దళితులను అడ్డంపెట్టుకుని నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం, మాజీ దళిత సీఎం దామోదరం సంజీవయ్యనే విస్మరించింది. అలాంటిది సామాన్య దళితులకు ఏ విధంగా న్యాయం చేస్తుంది. దళితులందరూ ఆలోచించాలన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కర్నూలు జిల్లాకి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ డిమాండ్ చేసిన విధంగా దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని వైసీపీ ప్రభుత్వాన్ని జనసేన పార్టీ దళిత నాయకులు దోమకొండ అశోక్ డిమాండ్ చేసారు.

# ఉద్యోగులను నిండా ముంచిన వైఎస్ జగన్ : కువైట్ జనసేన నాయకులు




**కువైట్, (జనస్వరం) :** ఏపీ ప్రభుత్వం నాడు ఉద్యోగులను, ఉపాధ్యాయులను, కార్మికులను రకరకాల ప్రలోభాలకు గురి చేసి, అధికారం చేపట్టిన సీఎం జగన్ రెడ్డి ప్రభుత్వం, నేడు వారిని ఆర్థికంగా నష్టపరచి ఆత్మక్షోభకు గురి చేసిందని జనసేన ఎన్నారై సేవా సమితి (కువైట్), గల్ఫ్ సేన-జనసేన సభ్యులు కంచన శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జీతాలు పెంపు అనేది ఉద్యోగికి సర్వసాధారణం. జగన్ రెడ్డి ప్రభుత్వం తన రాజకీయ చతురతను ఉద్యోగుల జీతాల విషయంలో ప్రదర్శించడం బాధాకరమన్నారు. పీఆర్సీ అమలు చేస్తే కనీసం వెయ్యి రూపాయలు పెరగక పోగా, ప్రతి ఉద్యోగి కూడా రెండు వేల నుండి పది వేల రూపాయలు పోగొట్టుకున్నారని తెలిపారు. ఉద్యోగులు ఎంతో పోరాడి సాధించుకున్న హెచ్ఆర్ఏ స్లాబులు 12, 14.5, 20, 30 లను 8, 16 కు తగ్గించి వారిని మనో వేదనకు గురి చేయడం తగదన్నారు. వారం రోజుల్లో రద్దు చేస్తామన్న సిపిఎస్‌ను మూడు సంవత్సరాలైనా పట్టించుకోక పోవడం ఉద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని తెలిపారు. ఉద్యోగుల తరపున మేము పోరాటాలకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. అర్ధరాత్రి పూట అడ్డుగోలు జీవోలను రద్దు చేసి ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన వేతన సవరణ జరగాలని డిమాండ్ చేస్తున్నామని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచన శ్రీకాంత్, దండు శేఖర్, దండు వేణు, అల్లం ప్రేమ్ రాయల్, దండు సురేష్, కొమ్మినేని బాలాజీ, చలపతి, వెంకటేష్ జనసైనికులు పాల్గొన్నారు.

## పద్మ శ్రీ డా.సుంకర వెంకట ఆదినారాయణరావుకు ఘన సత్కారం



**విశాఖపట్నం, (జనస్వరం) :** పద్మ శ్రీ పురస్కారానికి ఎంపికైన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా.సుంకర వెంకట ఆదినారాయణరావుని విశాఖలో జనసేన పక్షాన సత్కరించారు. జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్, ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ పి.ఉషాకిరణ్, జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ డా.సందీప్ పంచకర్ల, 22వార్డ్ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పాల్గొన్నారు. భీమిలీ ఇంచార్జ్ డా॥సందీప్ పంచకర్ల మాట్లాడుతూ పోలియో వ్యాధిగ్రస్తుల పాలిట దైవంగా పేరుపొందిన ఆయన తన వైద్య సేవల ద్వారా దేశ విదేశాల్లో ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. విశాఖలో ఫ్రీ పోలియో సర్జికల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్‌గా, ప్రేమ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అండ్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ జనరల్ గా సేవలదిస్తున్నారని తెలియజేసారు. అదేవిధంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి డా॥ ఆదినారాయణ అంటే ప్రత్యేక అభిమానమని, ఆయన చేసిన సేవలు అన్న పవన్ కళ్యాణ్‌కి ఎంతో ఇష్టమన్నారు. గతంలో విశాఖ వచ్చిన పవన్ కళ్యాణ్ స్వయంగా డా॥ఆదినారాయణ ఇంటికి వెళ్లి ఆయనకి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఆదినారాయణ లాంటి మహోన్నతమైన వ్యక్తికి పద్మ శ్రీ అవార్డ్ రావడం మా అందరికీ ఎంతో ఆనందంగా ఉందని సందీప్ పంచకర్ల అన్నారు.

## జనసేన పార్టీ పిఎసి సభ్యునిగా చేగొండి సూర్యప్రకాష్

**అమరావతి, (జనస్వరం) :** జనసేన పార్టీ కమిటీలలో మరికొన్ని నియామకాలకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆమోదం తెలిపారు. పార్టీలో అత్యున్నతమైన రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ)లో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన చేగొండి సూర్యప్రకాష్‌ని సభ్యునిగా నియమించారు. అదే విధంగా కాకినాడ, రాజమండ్రి, ఒంగోలు, తిరుపతి నగరాలకు అధ్యక్షుల్ని నియమించారు. సంగిశెట్టి అశోక్ (కాకినాడ), యర్నాగుల శ్రీనివాసరావు (రాజమండ్రి), మలగా రమేష్ (ఒంగోలు), జగదీష్ రాజారెడ్డి (తిరుపతి)లను నగర అధ్యక్షులుగా నియమించారు.



## జనసైనికుడిని పరామర్శించిన జనసేన నాయకులు మణికంఠ



**గుంతకల్లు, (జనస్వరం) :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుంతకల్ మండలం తిమ్మాపురం గ్రామం జనసైనికుడు షాషావలిని స్థానిక గుంతకల్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో అనంతపూర్ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ, జనసేన పార్టీ గుంతకల్ మండల అధ్యక్షుడు కురువ పురుషోత్తం, జనసేన నాయకులు, కార్యకర్తలు వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుడికి మనోధైర్యాన్నిచ్చి జనసేనపార్టీ మీకు, మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించాలి

### శింగనమల జనసేన నాయకులు డిమాండ్



**శింగనమల, (జనస్వరం) :** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ జనసేన నాయకులు ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు సాకే మురళి క్రిష్ణ జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తమ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కరోనా మూడో వేవ్ కేసులు ఎక్కువవుతుండడం వల్ల విద్యార్థులు చాలా మంది కరోనా బారిన పడుతున్నారు. వారి జీవితాలతో ఆడుకోవద్దని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. అదే విధంగా ఇప్పటికే రాష్ట్రంలో పలు పాఠశాలలో విద్యార్థులు కరోనా బారిన పడి బాదపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే తక్షణం స్పందించి కరోనా తగ్గేంత వరకూ పాఠశాలలకు సెలవులు మంజూరు చేయవలసినదిగా జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయిశంకర్, మధు, ప్రవీణ్, పెద్దయ్య, శేఖు రాము తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిమిరప రైతన్నలకి అండగా జనసేన పార్టీ



**పిఠాపురం, (జనస్వరం) :** గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో మిర్చి రైతుల సమస్యలను పిఠాపురం నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి, జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ దృష్టికి తీసుకొని వెళ్లడంతో వారి ఆదేశానుసారం దుర్గాడ గ్రామంలో జనసేన నాయకులు పర్యటించారు. వైరస్ తెగులు కారణంగా పచ్చి మిరప (మిర్చి) పంటలు వల్ల తీవ్రంగా నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు, మండల అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు డిమాండ్ చేశారు. గురువారం గొల్లప్రోలు మండలంలోని దుర్గాడ గ్రామాల్లో వైరస్ తెగులు దెబ్బతిన్న పచ్చి మిర్చి, ఉల్లి, కొబ్బరి తదితర పంటలను తూర్పు గోదావరి జనసేన పార్టీ కార్యదర్శులు మొగిలి అప్పారావు, బండి ఏసుబాబు, చీకట్ల శ్యాం కుమార్చ పిఠాపురం నియోజవర్గం జనసేన నాయకులు వూట నాని బాబు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు వెన్న జగదీష్ గొల్లప్రోలు మండల అధ్యక్షుడు అమరాది వల్లి రామకృష్ణ, దుర్గడా గ్రామ జనసేన నాయకులు ఇంటి వీరబాబు, రావుల వీరభద్రరావు మొగిలి శ్రీను, కోప్పన శివ, పెనుగొండ వెంకటేశ్వరరావు మరియు నియోజకవర్గ జనసేన నాయకులు జనసైనికులు పలువురు రైతులతో కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని, తీర చేతికందే సమయంలో వైరస్ తెగులు కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. సుమారు 800ఎకరాలులో మిర్చి తోటలో రసం పీల్చే పురుగులు (పేనుబంక) వలన పై ముడత, మొత్తం పూత పిందు మొత్తం రాలిపోతున్నాయి. దీనితో రైతులకు 1 ఎకరానికి 1 లక్ష వరకు పెట్టుబడి నష్టం వచ్చింది. రైతులకు 2లక్షలు నుండి 3 లక్షలు వరకు ఆదాయం పోయింది. కాబట్టి దీన్ని విపత్తుగా భావించి నష్ట పరిహారం రైతులకు ఇవ్వాలి అని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. పచ్చి మిర్చి పంటలు నష్టపోయిన రైతులకు పంట ఖర్చుల అంచనా ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు. అలాగే పంటల బీమా పథకం కింద వెంటనే రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వము నష్టపరిహారంపై ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. పంట నష్టం అంచనాలను వెంటనే వ్యవసాయ అధికారులు తయారుచేసి రైతుల నష్టపరిహార జాబితాలను ఉన్నతాధికారులకు పంపాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వము రైతులకు ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చాలని వారు కోరారు. వీరి వెంట దుర్గాడ గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆకుల నాగేశ్వరావు, కొరకుప్ప సత్యనారాయణ, ఆకుల నాగయ్య, ఇంటి శ్రీను, నాగళ్ళ అప్పారావు, బుర్ర అప్పన్న, రావుల క్రిష్ణ వారి పంట నష్టం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శులు మొగిలి అప్పారావు, బండి ఏసుబాబు, చీకట్ల శ్యామ్ కుమార్, గొల్లప్రోలు మండల అధ్యక్షులు అమరది వల్లి రామకృష్ణ, జనసేన నాయకులు తెలగశెట్టి వెంకటేశ్వరరావు, వెన్న జగదీష్, జడ్పిటిసి అభ్యర్థి వూట ఆదివిష్ణు, ఇంటి వీరబాబు, రాగుల వీరభద్రరావు, మొగలి శ్రీనివాస్, కొప్పున రమేష్, బొజ్జ శ్రీను, గంజి గోవిందరాజు వాకాపల్లి సూర్యప్రకాష్, విరవాడ ఎంపిటిసి అభ్యర్థి రామిశెట్టి సూరి బాబు, కీర్తి చంటి, సర్నిడి శ్రీను, యండ్రపు శ్రీనివాసు, మేళం బాబి, వినుకొండ అమ్మాజీ, సి.హెచ్ శిరీష, బెల్లంకొండ రవి, మైనం నాగేశ్వరరావు, చీకోలు రాజశేఖర్, తోట సతీష్, నామ శ్రీకాంత్, సి.హెచ్ సతీష్, దుర్గాడ జనసైనికులు, నాయకులు రైతన్నలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యపానం నిషేధిస్తే డిప్యూటీ సీఎంకి గుడి కడతాం

- ప్రజల ప్రాణాలు ముఖ్యమా? మద్యం షాపు ముఖ్యమా?
- కత్తెర పల్లి బెల్టుషాపును రద్దు చేయాలి
- గంగాధర నెల్లూరు జనసేన ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్



**కార్వేటినగరం, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, కొల్లాగుంట గ్రామం వద్ద ఉన్న బెల్ట్ షాప్ ను కత్తెర పల్లి గ్రామానికి మార్చడం సరైనది కాదని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు ముఖ్యమా లేక మద్యం షాపులు ముఖ్యమా అని ఎద్దేవా చేశారు. కత్తెర పల్లిలో ఏర్పాటు చేస్తున్న బెల్ట్ షాప్ నిర్మాణాన్ని, అక్కడ ప్రారంభించనున్న బెల్ట్ షాప్ ను తక్షణమే ఆపి, ప్రజా ప్రయోజనార్థమైన పనులు చేయాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని తెలిపారు. ఇక్కడ బెల్టుషాపులు కొనసాగిస్తే చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవ తీసుకుని ఈ ప్రాంతాన్ని మద్యరహిత ప్రాంతంగా చేయాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గం నుండే మద్యపానం నిషేధించడం కలిగితే డిప్యూటీ సీఎం నారాయణస్వామికి నియోజకవర్గంలో పాలాభిషేకం చేసి, ఒక గుడి కడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘువ, మండల ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వెంకటేష్, భగత్ సింగ్ స్టూడెంట్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సాయి కుమార్, జితేంద్ర, జనసైనికులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లాకు

## దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి

**పాణ్యం, (జనస్వరం) :** కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ చింతా సురేష్ బాబు జనసేన పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లాకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య పేరును ప్రతిపాదించిన విధంగా పెట్టాలని డిమాండ్ చేశారు. మీ తండ్రి పేరు కడప జిల్లా కు, మీ తండ్రికి మీకు మిత్రులైన ఎన్టీఆర్ పేరు కృష్ణ జిల్లాకు పెట్టినప్పుడు కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టడానికి ఏం అభ్యంతరం మీరు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలనుకుంటే తప్పకుండా కర్నూలు జిల్లాకు ఆయన పేరు పెట్టాలని జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కర్నూలు జిల్లా వివిధ నియోజకవర్గాల నాయకులతో, జనసైనీకులతో తదుపరి కార్యాచరణ ప్రణాళికల గురించి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మత్స్యకార విభాగ రాష్ట్ర కార్యదర్శి తెలుగు గోవింద రాజు, కర్నూలు జనసేన వీర మహిళ అనిత శ్రీ, పాణ్యం నియోజకవర్గ నాయకులు పోలూరి బాల వెంకట సుబ్బయ్య, టి.మంజునాథ్, వై.బజార్, సుధాకర్, మైనారిటీ నాయకులు కె.ఎం.డి.షబ్బీర్, కొండల్, నరసింహులు, సతీష్, భాస్కర్. డోన్ నియోజకవర్గ నాయకులు బాలు యాదవ్, పత్తికొండ నియోజకవర్గ నాయకులు గొవిందు, కోడుమూరు నియోజకవర్గ నాయకులు ఆకెపోగు రాంబాబు, కృష్ణ బాబు, శ్రీనివాస్ రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ నాయకులు జనసేన రాము మరియు జనసైనీకులు పాల్గొన్నారు.




## రేణిగుంటలో బస్సుల సమస్యపై జనసేన పోరాటం



**రేణిగుంట, (జనస్వరం) :** పట్టణంలోని ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న బస్సుల సమస్య చెన్నై, పుత్తూరు, సత్యవేడు, నగిరి, వెళ్లే బస్సులు రేణిగుంట పట్టణం మీదుగా వెళుతుండగా, రైల్వే ఫ్లైఓవర్ పనుల నిమిత్తం బైపాస్ కు మళ్లించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి అయ్యి 7 సం.లు అయినా కూడా బస్సులు మాత్రం ఇంకా బైపాస్ లోనే వెళ్తున్నాయి. దీనివల్ల పట్టణంలోని ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పూట చెన్నై, పుత్తూరు, నగిరి, సత్యవేడు తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు 3కిమి దూరంలో ఉన్న బైపాస్ కి వెళ్ళడానికి, ముఖ్యంగా ఆ ప్రాంతాల నుండి రాత్రి సమయాల్లో రేణిగుంటకి రావడానికి బైపాస్ జంక్షన్ లో దిగి రావాలంటే ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో మహిళలు జంక్షన్‌లో దిగి రావాలంటే ఆకతాయిలు, తాగుబోతుల వల్ల ఇబ్బందులు పడుతూ, ఆటోలకు వందల రూపాయలు డిమాండ్ చేస్తే ఇవ్వలేక ఇబ్బందులు పడుతున్నామని, ఎన్ని సార్లు ప్రజలు అభ్యర్థిస్తున్నా అధికారులు పట్టించుకోలేదని, ప్రజలు జనసేన పార్టీ దృష్టికి తీసుకుని వచ్చారు. జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంఛార్జ్ వినుత కోటా తిరుపతి ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ని కలిసి ఈ సమస్యని వివరించి, రేణిగుంట పట్టణ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు రేణిగుంట మీదుగా వెళ్లే ప్రతి బస్సును బైపాస్ లో కాకుండా, పట్టణంలోకి వచ్చి వెల్లేట్టు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్‌కి, తిరుపతి ఆర్టీఓకి కూడా పంపుతున్నట్లు ఆర్ఎంకి తెలిపారు. సమస్యను పరిష్కరించని యడల ప్రజలతో కలిసి జనసేన పార్టీ పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు త్యాగరాజులు, పార్థసారథి, గంగా, లోకనాధం, జ్యోతి, గోపి, మాజీ ఎంపీటీసీ జయలలిత తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగులను, ఉపాధ్యాయులను

## నిలువునా దగా చేసి ముఖం చాటేశారు

(మొదటి పేజీ తరువాయి)

ఉండేలా చేసిన ఆ పెద్దమనిషి ఇప్పుడు ఎందుకు ముఖం చాటేశారో ఉద్యోగులు నిలదీయాలని తెలిపారు. ఆర్థిక పరిస్థితి గురించి చర్చల సమయంలోనే ఎందుకు చెప్పలేదు? కరోనా సమయంలో కూడా రాష్ట్ర ఆదాయం బాగుందని కాగ్ పొగిడిందంటూ గొప్పలు చెప్పుకొన్న పాలకులు ఇప్పుడు మాత్రం పరిస్థితి బాగోలేదని ఎందుకు చెబుతున్నారు? అని అన్నారు.

**పెన్షనర్ల కన్నీళ్లు తుడిచేది ఎవరు?**

రిటైర్డ్ ఉద్యోగులకు కూడా పెన్షన్ తగ్గే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం భావ్యం కాదన్నారు. ఉద్యోగులో, పెన్షన్ అందుకొనేవారో, వారి జీవిత భాగస్వామో చనిపోతే.. అంత్యక్రియల నిమిత్తం ఇచ్చే మట్టి ఖర్చులను కూడా తొలగించడం అమానుషమని, 2019లో వైసీపీ ప్రభుత్వం పాలన మొదలైనప్పటి నుంచి మట్టి ఖర్చులను చెల్లించే విధానం ఆపేశారన్నారు. ఇప్పుడు పూర్తిగా రద్దు చేశారు. అలాగే 70సం. పైబడినవారికి ఇచ్చే క్వాంటమ్ పెన్షన్ అర్హతను 80సం.గా మార్చడం వృద్ధాప్యంలో ఉన్నవారిని బాధపెట్టడమే అవుతుందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతాలపై ఇచ్చిన అర్ధరాత్రి జీవోలను తక్షణమే రద్దు చేయాలి. ఆశుతోష్ మిశ్రా కమిటీ ఇచ్చిన నివేదికను ఉద్యోగులకు ఇవ్వాలని, జీతాలపై పెంపుపై చిత్తశుద్ధితో వ్యవహరించాలని తెలిపారు.

**బీజేపీ నేతల అరెస్టు అప్రజాస్వామికం**

నిరసన కార్యక్రమాలు చేపట్టడం.. వాస్తవాలు తెలుసుకొనేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించడం ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల బాధ్యతమని జనసేనపార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆ బాధ్యత తోనే బీజేపీ రాష్ట్ర నాయకులు గుడివాడ వెళుతుంటే అడ్డుకొని అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ఎంపీ సి.ఎం.రమేశ్, ఎమ్మెల్సీలు పి.వి.ఎన్.మాధవ్, వాకాటి నారాయణరెడ్డి, ఇతర నాయకులను అరెస్ట్ చేయడాన్ని జనసేనపార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గుడివాడలో జరిగిన పరిణామాలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపైనే ఉందన్నారు.

## రాయచోటి వద్దు రాజంపేట ముద్దు

**రాజంపేట, (జనస్వరం) :** రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు రాజంపేట జనసేన నాయకురాలు పోలిశెట్టి రజిత ఆధ్వర్యంలో జనసేన నాయకులు రాయచోటి వద్దు రాజంపేట ముద్దు అనే నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జనసేన నాయకురాలు పోలిశెట్టి రజిత మాట్లాడుతూ జిల్లాల విభజనతో రాజంపేటకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఏ వనరులు లేకుండా రాయచోటిని జిల్లా కేంద్రంగా ఎలా చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి సౌకర్యాలు లేని రాయచోటి జిల్లా కేంద్రంగా ప్రకటించడం అన్యాయమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంపై ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పునరాలోచన చేసి రాజంపేటను అన్న మయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, పోలిశెట్టి రమణయ్య, సుబ్బరాయుడు, కిషోర్, విజయ, లక్ష్మి దేవి, జయంతి, జానకి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు జనసేన పార్టీ నగర అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా జనసేన నాయకులు

**ఒంగోలు, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సహకారంతో ఒంగోలు జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ జనసేన పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులుగా నియమితులు ఐన సందర్భంగా ఒంగోలు లోని జనసేన పార్టీ కార్యాలయం లో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అరుణ రాయపాటి, కొత్తపట్నం మండల అధ్యక్షులు నున్నా జానకి రామ్, జనసేన నాయకులు ఆంజనేయులు వల్లంశెట్టి, పిల్లి రాజేష్, దండే అనిల్ కుమార్, మధు బొందిల, మని, మనోజ్ రాయల్, తిరుమలశెట్టి నాని, ఇర్ఫాన్, నజీర్, సుభాని, బాలసుబ్రహ్మణ్యం నున్నా, శ్రీనివాస్ పెర్నమిట్ట, మాల్యాద్రి నాయుడు, శ్రీహరి, నరేష్ గంధం, నవీన్ పవర్, నాగరాజు ఈదుపల్లి, సాయి కుమార్, శాలు, దండే సతీష్, శ్రీను, సాయి జల్లిపల్లి, జల్లిపల్లి వసంత్, నవీన్ నాయుడు, నవీన్ పవర్, శబరి, చిన్నోడు వీర మహిళలు ప్రమీల, కోమలి తదితరులు పాల్గొన్నారు.

## అంజనా దేవి జన్మదిన వేడుకలు

**నర్సీపట్నం, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాతృమూర్తి అంజనా దేవి జన్మదిన సందర్భంగా నర్సీపట్నంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

అంజనా దేవి జన్మదిన సందర్భంగా నర్సీపట్నంలో "అంజనా దేవి చారిటబుల్ ట్రస్ట్" వారి ఆధ్వర్యంలో నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ రాజన్న వీర సూర్య చంద్ర, సేవా ట్రస్ట్ అధ్యక్షులు పెను పోతుల నాగు చేతుల మీదుగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజ కార్యక్రమం, నర్సీపట్నం ఏరి యా ఆసుపత్రిలో ఉన్నటువంటి రోగులకు పండ్లు, బ్రెడ్ ఏరియా హాస్పి టల్ డాక్టర్ల పర్యవేక్షణలో పంపిణీ చేశారు.

తదుపరి పెద్ద బొడ్డేపల్లిలో ఉన్నటువంటి నిరాశ్రయుల ఆశ్రమంలో ఉన్నటువంటి నిరాశ్రయులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు పంపిణీ, MPP స్కూల్‌లో పుస్తకాలు, పెన్ లు పంపిణీ చేయడం జరిగింది.

## రాజంపేటను జిల్లాగా ప్రకటించాలి

రాజంపేట, (జనస్వరం) : అన్నమయ్య పుట్టిన నేల తాళ్లపాక రాజంపేట కేంద్రంగా చేయ రాజంపేట ముద్దు రాయచోటి వద్దు అనే నినాదాలతో, కడప ఎయిర్పోర్ట్‌కి 70కిలోమీటర్లు, రేణిగుంట ఎయిర్పోర్ట్ 80 కిలోమీటర్లు, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, అమరావతి, విశాఖపట్నం, ముంబై కనెక్టివిటీ రోడ్లు, కృష్ణపట్నమ్ పోర్ట్, స్వాతంత్ర పూర్వం వున్న సబ్ కలెక్టర్ కార్యాలయం, చెయ్యేరు ప్రాజెక్ట్ ధ్వారా మంచి నీరు, దక్షిణాది అయోధ్య ఒంటిమిట్ట రామాలయం, భాగవతంని రచించిన బమ్మెర పోతనామాత్యులు, యోగి వేమన శతకాలు రచించింది రాజంపేట పక్క ప్రాంతామైన చిట్వేల్‌లో, పరుశురాముడు గొడ్డలితో ఆయన తల్లిని ఖండిచడం తర్వాత పాపసంహార్ధం బహుదా నదిలో సంధ్యావంధానంలో చేతికి ఉన్న గొడ్డలి ఊడిపోవడంతో అతిర్యాల అనే పేరు రావడం, భక్త కన్నప్ప పుట్టిన ప్రాంతం ఉటుకూరు తదితర ఊర్లతో రాజంపేట విశిష్టతతో తెలుగు జాతికి ఏనాలిని కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసువచ్చిన రాజంపేటని కాదు అని అనమ్మయ్య జిల్లా గా ఉప్పు నీరుతో సత్తమతం అవుతున్న రాయచోటిని ప్రకటించడం ఎంత మాత్రం సభబు అని జనసేన నాయకులు ప్రభుత్వంపై మండి పడ్డారు.

# పాఠాలు చెప్పాల్సిన ఆచార్యులకే పాఠాలు నేర్పిన పాలవలస యశస్వి

### - దగ్గరుండి వినతిపత్రాలు రాయించిన జనసేన
### - స్కూళ్ళు మూసేందుకు జనసేన యత్నం
### - అడ్డుకున్న పోలీసులు

**విజయనగరం, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్ పాలవలస యశస్వి జిల్లాలో కరోనా ఉధృతంగా పెరుగుతున్న తరుణంలో విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, అధ్యాపకులకు కరోనా బారినుంచి కాపాడుదామనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యా శాఖ వారికి తాత్కాలికంగా బడులు మూయాలని వినతిపత్రాలను ఇచ్చినా ఫలితం లేకపోవటంతో, మరలా ఈమధ్యనే పట్టణంలో పలు



పాఠశాలలు పర్యటనల్లో స్కూల్ ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్‌కు, జిల్లా విద్యాశాఖ అధికారులకు తాత్కాలికంగా బడులు మూయమని వినతిపత్రాల్ని ఇమ్మనమని జనసేన కోరింది. ఈ మేరకు శుక్రవారం, మున్సిపల్ పరిధిలో ఉన్న కస్పా స్కూల్‌కు జనసేన పార్టీ నాయకురాలు యశస్వితో పాటు పలువురు జనసేన నాయకులతో వెళ్లి స్కూల్ అధికారులకు ఆరా తీయగా ప్రధానోపాధ్యాయులు వినతిపత్రం ఇవ్వలేదని తెలియడంతో జనసేన నాయకురాలు యశస్వి దగ్గరుండి కస్పా స్కూల్ ప్రధానోపాధ్యాయులచే మున్సిపల్ కమిషనర్‌కు, జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రాన్ని రాయించారు. ఈ సందర్భంగా యశస్వి మాట్లాడుతూ జిల్లాలో రోజుకు వందలాది కరోనా కేసులు నమోదవుతున్నాయని, అందుకు పిల్లల భవిష్యత్తు కోసం, పిల్లల తల్లిదండ్రుల కోసం, అధ్యాపకుల ఆరోగ్యం కోసమే జనసేన తాత్కాలికంగా విద్యాసంస్థలను మూయాలని కోరుతుందని, భవిష్యత్తులో జిల్లా అధికారులు విద్యా సంస్థలు మూయకుండా, పట్టించుకోకుండా ఉంటేగనుక జనసేన పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు), యర్నాగుల చక్రవర్తి, దాసరి యోగేష్, లోపింటి కళ్యాణ్, బొబ్బాది చంద్రు నాయుడు, కిలారి ప్రసాద్, మజ్జి శివశంకర్, శ్రీను, రమేష్, మురళీమోహన్, కృష్ణా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి




**ఆత్మకూరు, (జనస్వరం) :** రాష్ట్రంలో, జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లడం జరిగింది. అనంతరం ఆర్డీవోకి జనసేన పార్టీ తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ అత్యంత పేదరికంలో పుట్టి అసాధారణ వ్యక్తిగా దామోదరం సంజీవయ్య ఎదిగారని చెప్పారు. సంజీవయ్య, రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్ర రాష్ట్రంలో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేక మార్లు మంత్రి పదవిని సంజీవయ్య నిర్వహించారు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అవడం కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి. ఈయన కాంగ్రెసు పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిరస్మరణీ యులని, కర్నూలు జిల్లాలోని ఆయన ఇంటిని స్మారక చిహ్నంగా మారుస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ మేరకు స్మారక చిహ్నం కోసం రూ.కోటితో నిధి ఏర్పాటు చేస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారన్నారు. వెనుకబాటుతనాన్ని రూపు మాపేందుకు బీజాలు వేశారు. సీఎంగా రెండేళ్లే ఉన్నా ఎన్నో పనులు చేశారు. హైదరాబాద్ పరిసరాల్లో 6 లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు ప్రారంభించింది సంజీవయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జనసేన నాయకులు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## ఉద్యోగ సంఘాల్లో చీలికలు తెస్తున్న ప్రభుత్వం



**అనంతపురం, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీని ఆమోదింపచేసే కుట్ర పన్నుతోంది. చీకటి జీవోలను రద్దు చేసిన తర్వాత చర్చలకు వస్తా వని ఉద్యోగ సంఘాల నేతలు స్పష్టం చేసిన తర్వాత కూడా ప్రభుత్వం ఉద్యోగ సంఘాలలో చీలికలు తెచ్చి కొత్త సంఘాల్ని తయారుచేసి వారి తో చర్చలు జరపాలని చూడడం సహేతుకం కాదు. ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణారెడ్డి సలహాలు మాత్రమే ఇస్తే బాగుంటుందని సకల శాఖమంత్రిగా ఆయన వ్యవహరించడం ఏమిటని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి ప్రశ్నించారు.

ఆయన మాట్లాడు తూ రాష్ట్రములో ఏ సమస్య వచ్చినా సంబంధిత శాఖమంత్రి, ముఖ్య మంత్రి మాట్లాడడం లేదని సజ్జల రామకృష్టారెడ్డి మాత్రమే ప్రెస్మీట్లు పెట్టి తనకు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు.

మరి అలాంట ప్పుడు మంత్రివర్గంలో ఇంత మంది మంత్రులు ఎందుకని.. లేకపోతే జగన్మోహన్ రెడ్డి మంత్రి వర్గంలోని మంత్రులకు సంబంధిత శాఖలపై అవగాహన లేని కారణంగానే సజ్జల రామ కృష్ణా రెడ్డి మాట్లాడుతున్నారా.. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు 2015 పీఆర్సీ ప్రకారం కొత్త డిఏలను కలిపి జీతాలు ఇవ్వాలని కోరుతుంటే.. ఈ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన రివర్స్ పిఆర్సి ద్వారానే జీతాలు చెల్లిస్తామని ముందుకెళ్లడం పద్ధతి కాదన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఉద్యోగుల పక్షాన ఉద్యమాన్ని నిర్మించేందుకు సైతం వెనకాడబోమని జయరామిరెడ్డి స్పష్టం చేశారు.

## రైల్వేకోడూరుని బాలాజీ జిల్లాలో కలపండి

### - జనసేన నాయకులు అంకిపల్లి అఖిల్

**రైల్వేకోడూరు, (జనస్వరం) :** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలలో అన్న మయ్య జిల్లాగా ప్రకటించిన ప్రభుత్వం అన్నమయ్య జిల్లా అని ప్రకటించి హెడ్ కోటర్స్ ఏమో రాయచోటిలో ప్రకటించడం ఇది ఎంతవరకు న్యాయం అర్థం కావట్లేదు. కనీసం రైల్వేస్టేషన్ సరైన నీటి వసతి రాయ చోటి జిల్లా హెడ్ కోటర్స్ గా ప్రకటించిన బదులు అన్ని వసతులు ఉన్నా అన్నమాచార్యుడు సంకీర్తనలో రచించిన రాజంపేటనీ జిల్లా హెడ్ కోటర్స్‌గా ప్రకటించాలని అలా రాజంపేట హెడ్క్వార్టర్స్ అయినట్లయితేనే రైల్వే కోడూరు అన్నమాచార్య జిల్లాలో ఉంచాలని ప్రభుత్వాన్ని వేడుకుం టున్నామన్నారు. అలా చేతగాని పక్షంలో దయచేసి మా రైల్వే కోడూర్‌ని శ్రీ బాలాజీ జిల్లాలో కలిపి మా రైల్వేకోడూరు నియోజకవర్గానికి న్యాయం జరగాలని కోరుకుంటూ. లేదా జిల్లా కేంద్రానికి కావలసిన అన్ని అర్హత లు, వనరులు, వసతులు మా రైల్వేకోడూరు నియోజకవర్గంలో కలవు. జిల్లా అభివృధికి అవసరమయ్యే నిధులు సమకూర్చుకోవడానికి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన మంగంపేట



బైరైటీస్ గనులు మా రైల్వేకోడూరు నియో జకవర్గంలో కలవు. నీటి వసతికి కావాల్సిన వాగేటికోన, గొటిమానుకోన, చాకిరేవ కోన వంటి చిన్న, పెద్ద రిజర్వాయర్లు చాలా కలవు. నీటికి ఎటు వంటి ఇబ్బంది లేదు. ప్రధాన నగరాలకు వెళ్లేందుకు రెండు వరుసల రైలు మార్గం అనువుగా ఉంది. కృష్ణపట్నం పోర్టు, సరుకు రవాణాకు అనువైన రైలు మార్గం మా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబుల వారిపల్లె నుండి ఉంది. చైన్నై పోర్టుకు అనువైన జాతీయ రహదారి మార్గం ఉన్నా, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్(తిరుపతి) మా రైల్వేకోడూరు అతి సమీపంలో ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వసతులు, వనరులు, అర్హతలు మా రైల్వేకోడూరుకు కలవు. కావున మా రైల్వేకోడూ రును జిల్లా ప్రధాన కేంద్రంగా ప్రకటించాలని, లేదా శ్రీ బాలాజి జిల్లాలో కలిపితే మా రైల్వేకోడూరు అభివృధి చెందుతుందని రైల్వే కోడూర్ జనసేన పార్టీ యువ నాయకుడు అంకిపల్లి అఖిల్ కళ్యాణ్ మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గానికి న్యాయం జరిగేలా ముందుకు వెళ్లాలని దయచేసి ప్రభుత్వాన్ని రైల్వే కోడూరు జనసేన పార్టీ ద్వారా విన్నవించుకుంటున్నామని తెలియజేశారు.